
కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
బుధవారం 02, ఏప్రిల్ 2025 | 16 పేజీలు



## సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నెంబర్ వన్



మాజీ మంత్రి జీవన్ రెడ్డి

5లో..



# ఆశల పల్లకిలో భూభారతి

- భూ భారతి ఏర్పాటు పై రైతులు ఎదురుచూపులు
- భూ సమస్యల పరిష్కారానికై సుమారు 30 వేల ఫిర్యాదులు
- పరిష్కారం కాని అనేక బూ సమస్యలు
- సాదా బైనమా భూ పిర్యాదులు ఎక్కువ
- ప్రజావాణిలోనే భూ సమస్యల ఫిర్యాదులు
- కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న అన్నదాతలు, బాధితులు
- సతమత మవుతున్న అధికారులు

2లో..

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బిఆర్ఎస్ ప్రభుత్వం నూతనంగా ధరణి పోర్టల్ ఏర్పాటు చేయడంతో అనేక బూ సమస్యలు ఏర్పడి ఆ సమస్యలు పరిష్కారం గాక రైతులు, భూ బాధితులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ భూ సమస్యలను గుర్తించిన నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ స్థానంలో భూభారతి పోర్టల్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించి సంవత్సర కాలం గడుస్తున్నా, ఇప్పటికీ భూభారతి పోర్టల్ ఏర్పాటు చేయకపోవడంతో వేయి లలో దరఖాస్తులు పెండింగ్ లో ఉండగా రైతులు భూ బాధితులు భూ సమస్యలు పరిష్కరించాలని కార్యాల చుట్టూ తిరుగుతున్న ఏమి చెప్పలేక అధికారులు సతమత మవుతున్నారు.



సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కరీంనగర్‌లో తాగునీటికి సమస్య లేదు

మంత్రి పొన్నం ప్రభాకర్

## దేశంలోనే సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం..

కరీంనగర్,ప్రభాతవార్త: భారతదేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక మని, ముఖ్యమంత్రి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా తినదగిన బియ్యం సరఫరా చేస్తామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలిచే పథకమని..



2లో..



16లో..

## నిరుపేదల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### నర్సింగపూర్‌లో ఉచిత సన్న బియ్యం పంపిణి ప్రారంభం

చందుర్తి ఏప్రిల్ 1 ప్రభాతవార్త:

నిరుపేదల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యయ మని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.. మంగళవారం చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు పంపిణీ చేస్తున్న ఉచిత సన్నబియ్యం పథకాన్ని ప్రభుత్వ విప్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు అందించే దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యం అందించాలని ఒక దృఢ సంకల్పంతో రాష్ట్రంలో మేనిఫెస్టోలో చెప్పకుండా ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొట్టమొదటి సరిగా నర్సింగాపూర్ గ్రామంలో అమలు చేయడం జరిగిందన్నారు..

# ఆశల పల్లకిలో భూభారతి

మొదటి పేజీ తరువాయి..

కాగా రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ ను తీసుకొచ్చింది.పోర్టల్లో అనేక లోటుపాట్లు ఉండడంతో చాలామంది రైతుల భూములకు సంబంధించిన వివరాలుతప్పుగా నమోదయ్యాయి. వీటిలో ఎక్కువగామిస్సింగ్ సర్వే నంబర్లు, భూముల హెచ్చుతగ్గుల, ఒకరి భూమి ఇంకొకరి పేరు మీద నమోదు కావడం, ఒకరి పేరు మీద మొత్తానికి భూమి లేకపోవడం,తోపాటు అనేక సమస్యలు చోటుచేసుకున్నాయి. అనేకమంది రైతులు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఫిర్యాదు చేసినప్పటికీ సంవత్సరాలు గడిచిన బాధిత రైతుల, భూ సమస్యలు పరిష్కారం కాలేదు.తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణి పోర్టల్ఎత్తివేసి భూభారతి పోర్టల్ ను అనేక చేర్పులు మార్పులతో రూపొందించింది. కానీ..అది పూర్తిస్థాయిలో అమలుకాకపోవడంతో రైతులు, భూ బాధితులునానా ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుతంధరణి పోర్టల్లో సాంకేతిక సమస్యలు రావడంతోరిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, సాదా బై నామాలుఇతర లావాదేవీలు ఆస్యమవుతున్నాయి. రైతులు భూముల క్రయవిక్రయాలు చేయడంతో స్లాట్ బుకింగ్లోనూ జాప్యంజరుగుతోందని అనేకమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరణిపోర్టల్ గతంలో టెరాసిస్కు ఉండగా ప్రస్తుతం నేనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్కి వెళ్లింది. అయినా తిప్పు తప్పడం లేదు. జిల్లాలో మ్యుటేషన్లు, నాలా,జీపీఏ, పీవోబీ, కోర్టుకు సంబంధించిన రైతు పాస్బుక్,డేటా కరెక్షన్లు అనేకంగా పెండింగ్లో ఉంటున్నాయి. నిత్యం రైతులు కలెక్టర్ కార్యాలయం,ఆర్డీవో, తహసీల్దార్కార్యాలయాల చుట్టూ తిరగడంతోపాటు, ప్రజావాణిలో అత్యధికంగా ఫిర్యాదులుచేస్తున్నారు. రైతుల్లో ముఖ్యంగా ఖాతా సర్వేనంబర్మిస్సింగ్, పట్టాదారుల పేర్ల తప్పులు, విస్తీర్ణంలోహెచ్చుతగ్గులతో పాటు, సాదా బైనామాలు 25వేల వరకు ఉండగా మొత్తం సుమారు 30 వేల భూములకు సంబంధించిన ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నట్లు సమాచారం.ఇలా ఎన్నో సమస్యలుంగా వాటి పరిష్కారం కోసం ఇప్పటికీ కార్యాలయచుట్టూ రైతులు, భూ బాధితులు తిరుగుతున్నారు. గతంలో ప్రభుత్వం కొన్నిమాడ్యుల్స్కు అవకాశం ఇవ్వగా రైతులు మీసేవలోఫీజులు చెల్లిస్తూ దరఖాస్తు చేసుకుంటున్నారు.రెవెన్యూ అధికారులు సరైన ధ్రువీకరణ పత్రాలులేవని రిజెక్ట్ చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.పెండింగ్లోనే..ధరణి పోర్టల్...కొత్త పోర్టల్ ఎప్పుడో..?ధరణి పోర్టల్ ద్వారా రైతులు అనేక ఇబ్బందులకు గురవుతుండగా.. కాంగ్రెస్ ప్రభుత్వంనూతనంగా భూభారతి పోర్టల్ ను తీసుకొచ్చిన విషయం తెల్సిందే. ఇది మరో నెల రోజుల్లోప్రారంభం కానున్నట్లు అధికారులు చెబుతున్న సంవత్సరం కాలం నుండి వాయిదాలు వేయడంతో ఇబ్బందులు పడుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూభారతి పోర్టల్ అందుబాటులోకి వస్తే సమల్యు త్వరగా పరిష్కారమయ్యే అవకాశాలున్నాయని అధికారులు పేర్కొంటున్నారు. భూసమస్యలు పరిష్కారం కాక..సాదా బై నామాలు కాక, పట్టాదారుపాస్పుబక్లలు లేక రైతులు ప్రభుత్వ ప్రయోజనాలు పొందలేకపోతున్నారు.గతంలో ధరణి పోర్టల్ లో భూమి క్రయవిక్రయాలు జరిపి రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న సమయంలో సర్వే నెంబరు తప్పుగా భూపరిది తప్పుగా లేదా ఇంటిపేరు రైతు పేరు తప్పుగా అనుకోకుండా నమోదు అయితే రిజిస్ట్రేషన్ కు కట్టిన డబ్బులు , రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసుకుంటే డబ్బులు రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులు భూ సమస్యల కోసం కలెక్టర్కు దరఖాస్తు చేసుకుంటున్నారు. అధికారులు స్పందించి ధణిలోని, లేదా భూభారతి సాంకేతిక సమస్యలను తొలగించి సమల్యు పరిష్కరించేలా చూడాలని రైతులుకోరుతున్నారు. . గతంలో ధరణి లో రైతులు ఏదైనా మీసేవలో దరఖాస్తు చేసుకుంటే నేరుగా కలెక్టర్ లాగిన్ కు వెళ్లేది. వచ్చిన దఖాస్తులను పరిశీలించి వారు తహసీల్దార్కు పంపించేవారు. కానీ సాంకేతిక కారణాలతో చాలా వరకుపెండింగ్లోనే ఉంటున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా భూభారతిపోర్టల్ తీసుకువచ్చినప్పటికీ అది ఇంకా అందుబాటులోకి రాలేదు. రైతుల భూముల సమస్యల పరిష్కారానికి ధరణి వెబ్సైట్ ద్వారా కలెక్టర్లకు విన్నించేందుకు ధరణి వెబ్సైట్ జేఎల్ఎం టీమ్ 33బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 2020 అక్టోబర్ మాడ్యుల్సున్న అందుబాటులోకి తెచ్చారు. ధరణి దరఖాస్తులుచాలా పెండింగ్ లో ఉండగా, కొన్నిచోట్ల ఇబ్బందులున్నాయి.గతంలో ధరణిలో సమస్యలు వల్ల రైతులు భూ బాధితులు తీవ్ర ఇబ్బందులు పడగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన భూభారతి పోర్టల్ రైతులకు సులభతరంలో భూ సమస్యల పరిష్కారం కావడానికి తయారు చేశామని చెబుతుండగా రైతులు రేపు మాపో భూభారతి ప్రారంభమవుతుందని వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు ఇప్పటికీ భూభారతి అమలు చేయకపోవడంతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ మా బూ సమస్యలు ఎప్పుడు పరిష్కారం అవుతాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు భూభారతి పోర్టల్ ను త్వరగా ప్రారంభించి సాదా బైనామాలతో పాటు అనేక భూ సమస్యలపై రైతులు చేసిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి, ఆర్థికంగా నష్ట పోక ముందు ఆదుకోవాలని లేనిచో ఆత్మహత్య లు చేసుకునే పరిస్థితి నెలకొన్నదని,రైతులు భూభా ధితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# దేశంలోనే సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం..

మొదటి పేజీ తరువాయి..

మంత్రి పేర్కొన్నారు. కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీ లో మంగళవారం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు మంత్రి సన్న బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు తమ ప్రభుత్వం అందిస్తున్నదని, ఈ పథకాన్ని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో అర్హులైన పేద ప్రజలందరికీ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం తో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని మంత్రి వెల్లడించారు. కరీంనగర్ జిల్లాలో 566 రేషన్ షాపుల ద్వారా 2,76,930 రేషన్ కార్డ్ దారులకు, ఎనిమిది లక్షల పదివేల మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతినెల ఒక్కొక్కరికి ఆరు కిలో చొప్పున సన్న బియ్యం అందిస్తామని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో వానాకాలంలో 72 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం వరి ధాన్యం ఉత్పత్తి అయిందని, దీని ద్వారా 34 వేల మెట్రిక్ టన్నుల సన్నబియ్యం అందుబాటులోకి వచ్చిందని వెల్లడించారు. తమ ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యం పండించేందుకు రైతులకు ఎకరానికి బోనస్ 500 రూపాయల చొప్పున అందిస్తున్నదని తెలిపారు. రైతులకు దాదాపు 36 కోట్ల రూపాయలు సన్న రకం వరి ధాన్యానికి బోనస్ కింద అందించామని చెప్పారు. పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ సర్కారు ఇలాంటి ఆలోచన చేయకపోవడం శోచనీయ మన్నారు. పేద ప్రజలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కరీంనగర్లో తాగునీటికి ఎలాంటి డోకా లేదని, కొందరు ప్రజలను కన్ఫ్యూజన్ చేసేందుకు తాగునీటి సమస్య ఉందని రాద్ధాంతం చేస్తున్నారన్నారు. వారి మాటలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. కరీంనగర్లో జూలై వరకు ఎలాంటి తాగునీటికి ఎలాంటి సమస్య ఉండదని, ఒకవేళ ఎక్కడైనా తలెత్తినా అధికారులు తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటారని మంత్రి పేర్కొన్నారు. ఎల్ఎండి రిజర్వాయర్లో ప్రస్తుతం 5.70 టీఎంసీల నీరు ఉందని, జూలై నెల వరకు కరీంనగర్లో తాగునీటి సమస్యకు ఎలాంటి డోకా లేదని తెలిపారు. మిడ్ మానేర్ రిజర్వాయర్లో ప్రస్తుతం 8.78 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని తెలిపారు. తాగునీటిపరంగా ఎలాంటి ఇబ్బందులు రావని, ఒకవేళ ఎక్కడైనా తలెత్తిన అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటారని మంత్రి భరోసా ఇచ్చారు. సమర్థవంతంగా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. తాగునీటిపై రాజకీయం చేసే వారిని ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం విప్లవాత్మకమైం దని ప్రజలంతా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధనికులు తినే బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తున్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనంగా పనిచేస్తుందని తెలిపారు. ఇన్ని రోజులు దొడ్డు బియ్యం అందించిన నేపథ్యంలో తలెత్తిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పేదలకు సన్న రకం బియ్యం అందిస్తున్నదని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక రకాలుగా ఆలోచించి ఈ మహత్తరమైన పథకానికి రూపకల్పన చేశారని తెలిపారు. బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకే సన్న రకం బియ్యం పంపిణీని ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. పేద ప్రజలంతా సన్నరకం బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంత్రి పలువురూ లబ్ధిదారులకు సన్నారకం బియాన్ని పంపిణీ చేశారు. ఈ సమావేశంలో

అదనపు కలెక్టర్ లక్ష్మీ ్ర కిరణ్ రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, డీఎస్ఓ నర్సింగరావు, సివిల్ సప్లై డిఎం రజనీకాంత్, అర్బన్ బ్యాంకు అసోసియేటెడ్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఆకుల పద్మ ప్రకాష్ నేతి కుంట యాదయ్య, నాయకులు మల్లికార్జున రాజేందర్, ఆకార భాస్కర్ రెడ్డి, మాచర్ల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.






## తాడిచర్ల ఓసిపిని సందర్శించిన జెన్కో సీఎండి సందీప్ కుమార్ సుల్తానియా



*మల్హార్ రావు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్ల (కాపురం) గ్రామాలలో టీఎస్ జెన్కో ఆధ్వర్యంలో ఎమ్మార్ సంస్థ నిర్వహిస్తున్న ఉపరితల బొగ్గు గనులను టీఎస్ జెన్కో సిఎండి సందీప్ కుమార్ సుల్తానియా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిఎండి గని వ్యూ పాయింట్ వద్దకు వెళ్లి పూర్తి స్థితిగతులను పరిశీలించారు. గనిలో పాటిస్తున్న భద్రత ప్రమాణాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఈ ఏడాది నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి సాధించడం పట్ల అధికారులను అభినందించారు. ఇదిలా ఉండగా తాడిచర్ల డేంజర్ జోన్ లోని ఇండ్లను వ్యూ పాయింట్ వద్ద నుంచి పరిశీలించిన జెన్కో సీఎండి త్వరలోనే పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. జెన్కో సిఎండి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాటారం డిఎస్పి ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎమ్మార్ ఎండి మహేష్ రెడ్డి, సీఈఓ డిఎల్ఆర్ కె ప్రసాద్, ఏ ఎమ్ ర్ వైస్ ప్రెసిడెంట్లు విశ్వనాథరాజు, శ్రీధర్, జెన్కో డైరెక్టర్ లక్ష్మయ్య కేటిపిపి సీఈ శ్రీ ప్రకాష్, జెన్కో ఏజెంట్ జీవకుమార్, జిఎం మోహన్ రావు , అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్ రెడ్డి, జనరల్ మేనేజర్ కె ఎస్ ఎన్ మూర్తి, జెన్కో, ఏఎంఆర్ అధికారులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం లోని అన్ని రంగాల అభివృద్ధి

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం లోనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతున్నాయని జగిత్యాల ఎమ్మెల్యే



సంజయ్ కుమార్ పేర్కొన్నారు జగిత్యాల జిల్లా కేంద్రంలోని మోతె రోడ్డు పార్టీ కార్యాలయంలో మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి తో కలిసి పనిచేస్తున్నామన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రం నలువైపుల శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదీ.. పేర్కొన్నారుకాంగ్రెస్ పార్టీ హయంలో గతంలో ఎస్సారెస్పీప్రాజెక్ట్ లో భాగంగా జగిత్యాల లో 300 ఎకరాలలో కాద ఏర్పాటు. చేశారన్నారు197374 లో చల్ గల్ వాలంతరీ కేంద్రం,1980 లో పొలాస వ్యవసాయ పరిశోధన కేంద్రం స్థాపనకు బీజం పడింది అన్నారుజగిత్యాల పట్టణంలో 14 జోన్ల లో 121 సర్వే నంబర్ లను మార్పు చేశామ న్నారుకాంక్రీట్ జంగల్ గా మారిన జగిత్యాల ను పరిసర గ్రామాలను సైతం కలిపి అభివృధి విస్తరణ కు కృషి చేశా మన్నారు.ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవడం అభివృద్ధి చేయటం నా బాధ్యత అన్నారు.రాష్ట్రంలో అతి పెద్ద ప్రాజెక్ట్ 4520 డబల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ కాలని.. నిర్మించామన్నారుమల్యాల మండలం నూకపల్లి, నర్సింగాపూర్ 188 ఎకరాలను జగిత్యాల మున్సిపల్ లో కలపడం కోసం క్యాబినెట్, అసెంబ్లీ లో తీర్మానం చేయటం జరిగింది,గవర్నర్ ఆమోదం మాత్రమే మిగిలి ఉంది. అన్నారుకేంద్ర పట్టణ,గృహ నిర్మాణ అభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ను గతంలో కలిసి అభివృద్ధి కి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేటం జరిగింది.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఎస్ కె కన్సల్టెన్సీ ఆధ్వర్యం లో సర్వే పూర్తి అయింది. అన్నారు350 కోట్ల పైగా నిధులతో అధికారులు డి పి ఆర్ సిద్ధం చేయటం జరిగింది అన్నారు ప్రణాళిక ప్రకారం జగిత్యాల పట్టణం అభివృద్ధి... చేస్తున్నామన్నారు రైతులకు నష్టం కాకుండా మాస్టర్ ప్లాన్ అమలు చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నాం..మాస్టర్ ప్లాన్ ద్వారా రైతులకు ఎలాంటి నష్టం కలగదు... అన్నారుఅమృత్ స్కీమ్ లో 3 ఏండ్ల లో ప్రతి ఇంటికి త్రాగు నీరు..యు ఐ డి ఎఫ్ ప్రకారం 1 లక్ష జనాభా ఉన్న పట్టణానికి కేంద్ర రాష్ట్ర భాగస్వామ్యం తో అమృత్ స్కీమ్ అమలు చేస్తూ నిధులు కూడా మంజూరు అయ్యాయి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు అడువల జ్యోతి లక్ష్మణ్,గోలి శ్రీనివాస్, క్యాదసు నాగయ్య,పద్మావతి పవన్, మల్లవ్వ తిరుమలయ్య, కుసరి అనిల్, కొలగని సత్యం,శ్రీనివాస్,దుమాల రాజ్ కుమార్,శరత్ రావు,కోటేశ్వర రావు,శ్రీరామ్ భిక్షపతి,వెంకటేష్, శ్రీకాంత్,గట్టురాజు,మారరవిశంకర్,రహీం,నాయకులు తదితరులు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

## అనారోగ్యంతో బాధపడుతూ వృద్ధురాలు ఆత్మహత్య

గొల్లపల్లి ప్రభాతవార్త :

మండలంలోని గోవింద పల్లె గ్రామానికి చెందిన బింగి వెంకటమ్మ (72)అనారోగ్యంతో బాధపడుతూ వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెంకటమ్మ గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడు తుంది. థైరాయిడ్,షుగర్ వ్యాధులకు మందులు వాడుతుండగా కొద్ది రోజుల క్రితం కడుపులో నొప్పి రావడంతో జగిత్యాల లోని ఆసుపత్రిలో కుటుంబ సభ్యులు వైద్య పరీక్షలు నిర్వహించగా క్యాన్సర్ అని తేలింది.కరీంనగర్ లోని ఆసుపత్రిలో మంగళవారం రోజున ఆపరేషన్ నిర్వహిస్తారన్న భయంతో మంగళవారం మబ్బుల గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడి ఈ త. రాకపోవడంతో మృతి చెందిందని మృతురాలి కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

## ఎస్సారెస్పీ కెనాల్‌లో గుర్తు తెలియని మృతదేహం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ నర్సింగాపూర్ గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ లో గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యం అతని వయసు సుమారు 35 నుండి 40 సంవత్సరాల మధ్యలో ఉంటుందని మృతుని యొక్క శరీరం పైన బ్రౌన్ కలర్ ఫార్మల్ ప్యాంటు మెరూన్ నలుపు రంగు పొడుగు గీతలు గల ఫుల్ హ్యాండ్ చొక్కా కలదు మృతదేహం గుర్తించిన వివరాలు తెలిసిన వాళ్లు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ ఈ ఫోన్ నెంబర్లు సి ఐ రూరల్ 87126 56816 ఎస్ ఐ రూరల్ 8712656822 సంప్రదించవలసిందిగా తెలిపారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని పట్టుకున్న సిసిఎస్ పోలీసులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ అంతర్గం గ్రామంలో గంజాయి అమ్ముతున్నారన్న సమాచారం మేరకు సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తనిఖీ చేయగా నాగశెట్టి స్వామి!!సన్నీ వయస్సు 21 సంవత్సరాలు అంతర్గం గ్రామం అనే వ్యక్తి వద్ద 130 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని రూరల్ పోలీసులకు అప్పగించి కేసు నమోదు చేయడం జరిగింది ఈ తనిఖీలో హెడ్ కానిస్టేబుల్ రమేష్ కానిస్టేబుల్ వినోద్ కుమార్ రమేష్ పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది యువతి ఆత్మహత్య

గొల్లపల్లి ప్రభాతవార్త :

ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యంతో బాధపడుతూ యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన గొల్లపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై చిర్ర సతీష్ వివరాల ప్రకారం గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన ఎనగందుల జయంతి (25) డిగ్రీ పూర్తి చేసి ప్రస్తుతం ఇంటి వద్దనే ఉంటుంది.గత కొన్ని రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతూ ఒకవైపు ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తి చెంది వంట రూమ్ లోని ఇనుపరాడుకు చున్నీతో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది.మృతురాలి తల్లి లక్ష్మి గొల్లపల్లి గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్మికురాలుగా పనిచేస్తుంది ఆవిడ కు ఇద్దరు కుమార్తెలు కాగా పెద్ద కుమార్తెకు వివాహం అయ్యింది.ఆర్థిక ఇబ్బందులు ఉన్న జయంతిని డిగ్రీ వరకు చదివిపించింది చేతికి అంది వచ్చిన కుమార్తె చనిపోవడంతో చిన్న వయసులోనే నూరేళ్ల నిండాయ తల్లి అంటూ తల్లి విలపించటం కలచివేసింది. అందరితో కలివిడిగా ఉంటూ అకస్మాత్తుగా ఆత్మహత్యకు పాల్పడడంతో కాలనీవాసులు కన్నీరు మున్నీరుగా విలపించారు.సోమవారం రాత్రి ఎప్పటిలాగే భోజనం చేసి నిద్రించగా మంగళవారం ఉదయం లేచి చూసేసరికి వంట రూమ్ లో చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని మరణించిందని తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

## చోరీ కేసును చేధించిన పోలీసులు

బోయినిపల్లి, ప్రభాత వార్త:





బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామానికి చెందిన సట్టా జలజ అను ఆమె తన ఇంట్లో మార్చి 28న దొంగతనం జరిగిందని, తన ఇంట్లో బంగారం, వెండి ఆభరణాలు గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లారని ఇచ్చిన దరఖాస్తు పై పోలీసులు కేసు నమోదు చేశారు. వేములవాడ ఏసీపీ ఆధ్వర్యంలో వేములవాడ రూరల్ సిఐ, బోయినిపల్లి ఎస్ఐ ని ఇద్దరిని కలిపి రెండు టీములుగా ఏర్పాటు చేసి టెక్నికల్ ఎవిడెన్స్, సిసి ఫుటేజ్ లా ఆధారంగా కరీంనగర్ కు చెందిన ఇద్దరు మైనర్ యువకులను, భార్యాభర్తలను మొత్తం నలుగురిని పట్టుకొని వారి వద్ద నుండి నాలుగున్నర తులాల బంగారం, రెండు జతల పట్ట గొలుసులు రికవరీ చేశారు. వీటితో పాటు నలుగురు దొంగలు కరీంనగర్ లో ఒక బైకు, వేములవాడలో ఒక బైకు దొంగతనం చేశారని,వెంకట్రావుపల్లి గ్రామంలో వెల్డింగ్ షాప్ లో ఒక మిషన్ దొంగతనం చేశారని చెప్పగా వీరి వద్ద నుండి రెండు బైకులను, వెల్డింగ్ షాప్ లోని మిషన్ ను రికవరీ చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ దొంగలను పట్టుకోవడంలో చురుకుగా వ్యవహరించిన వేములవాడ రూరల్ సిఐ ని, బోయినిపల్లి, కానిస్టేబుల్స్ తిరుపతి, కోటేశ్వరరావులను వేములవాడ ఏసీపి అభినందించారు. దొంగలను విచారణ అనంతరం జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు

చందుర్తి ఏప్రిల్ ప్రభాతవార్త:



చందుర్తి మండలం సనుగుల గ్రామంలో దేవుని తండాకు వెళ్లే రహదారిలో మంగళవారం ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి, చందుర్తి మండల కేంద్రానికి చెందిన కోన నరేష్ (36) మల్యాల గ్రామానికి చెందిన కాదాసు నర్సయ్య(35) ద్విచక్ర వాహనంపై వట్టిమల్ల గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా కోళ్ల ఫారం వద్ద మూలమలుపు ఉండడంతో వాహనం అదుపుతప్పి కింద పడడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి, గాయపడ్డ ఇరువురిని 108 అంబులెన్స్ లో వేములవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు

## ప్రభుత్వ పథకాలపై కళా ప్రదర్శన

చందుర్తి ఏప్రిల్ 1 ప్రభాతవార్త:



ప్రభుత్వ పథకాలు, ఎండ తీవ్రతపై జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో చందుర్తి మండల కేంద్రంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు ఆధ్వర్యంలో మంగళవారం కళా ప్రదర్శన ఇచ్చారు. ఎండ తీవ్రత, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ ల ను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ప్రదర్శన ఇచ్చారు, గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు గ్రామపంచాయతీ సిబ్బందికి తడి,పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలన్నారు, పరిసరాల పరిశుభ్రత,సీజనల్ వ్యాధుల పై పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు, సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు,స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కళాకారులు గడ్డం దేవయ్య, పూడూరు సంజీవ్, ర్యూస్సీ, లావణ్య, కిన్నర, శ్రీలత, శిరీష గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు కాంగ్రెస్ పార్టీ నాయకుల సాయం

ధర్మపురి ప్రభాతవార్త:



ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదినం సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం అనాథ పిల్లలకు రూ. 21 వేలు సాయం అందిం చారు.ధర్మపురి మండలం నక్కపేట గ్రామానికి చెందిన పుట్ట నర్సయ్య అనే వ్యక్తి గత కొంత మరణించిగా , తన భార్య జమున మూడు రోజుల క్రితం మృతి చెందింది. వీరికి ఒక కూతురు, ఇద్దరు కుమారులు ఉండగా కూతురికి వివాహం జరిపించారు. ఇద్దరు కుమారులు చదువుకుం టున్నారు. పేదరికంతో పాటు తల్లిదండ్రులు మరణించడంతో ఇబ్బందుల్లో ఉన్న సదరు అనాథ పిల్లలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి వద్దకు వెళ్లి ఇట్టి సాయం అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, వేముల రాజేష్, జక్కు రవీందర్, సంగ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ధనలక్ష్మి దేవికి పూజలు నిర్వహించిన ఆర్జీ I జీఎం

గోదావరిఖని, ప్రభాతవార్త:

202526 ఆర్థిక సంవత్సరంను పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 1 జీఎం కార్యాలయంలోని ఫైనాన్స్, అకౌంట్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం ధనలక్ష్మి పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. జీఎం డి.లలిత్ కుమార్ హాజరై ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సింగరేణి ఉత్పత్తి, ఉత్పాదకత పెంపొందించుకొని మంచి లాభాల బాటలో ముందుకు వెళ్లాలని వేడుకున్నారు. అనంతరం మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంను ముగిసి నూతన ఆర్థిక సంవత్సరం 2025-26 గణాంకాలు ఏప్రిల్ నెలలో మొదలయి మార్చితో ముగుస్తాయని, ప్రతి ఆర్థిక సంవత్సరం మొదటి రోజున ఈ విధంగా లక్ష్మి దేవి పూజ చేయడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. జీఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ కె.హెచ్.ఎన్ గుప్తా, క్వాలిటీ జీఎం ఆర్జీ రీజియన్ ఖైద్య, ఎస్ఓటూ జీఎం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, డిజిఎం ఫైనాన్స్ ధనలక్ష్మి బాయి, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, అకౌంట్స్ అధికారులు క్రాంతి కుమార్, శ్రీహర్ష, రజినీ, అధికారులు సాయి ప్రసాద్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగిరెడ్డి నరేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

భీమారం, ప్రభాతవార్త



ఎన్ఆర్ఐ రాష్ట్ర అధ్యక్షుడు, భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం రాత్రి సౌదీ అరేబియాలో ఘనంగా నిర్వహించారు. నరేష్ రెడ్డి మిత్రుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పెడిమల్ల ప్రదీప్, చెన్నమనేని రాజు రావు, మరిపెల్లి శ్రీకాంత్ శ్రీనివాస్, కొత్తపెల్లి భూమేష్, డదులూరి చిరజీవి మరిపెల్లి రమేష్, సురేష్, మధు, లక్ష్మణ్, అంజయ్య, మహేంధర్ శ్రీరాముల, కొత్తపెల్లి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించవద్దు

కోరుట్ల, ప్రభాతవార్త




పెద్దపల్లి జిల్లా గోదావరిఖని మున్సిపల్ఆఫీస్ పక్కన తీన్ రాస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించాలనుకోవడం సరికాదని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు అన్నారు. కోరుట్ల పట్టణంలోని మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర మాజీ మంత్రి, దివంగత కాకా వెంకటస్వామి ఆర్థిక సహాయంతో మంత్రి శ్రీధర్ బాబు తోడ్పాటుతో మున్సిపల్ మాజీ చైర్మన్ స్వర్గీయ బడికెల రాజలింగం ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. భారతజాతి గర్వించే అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడమంటే అన్ని వర్గాల ప్రజలను, ముఖ్యంగా దళిత సమాజాన్ని అవమానించడమన్నారు. రామగుండం రాజీవ్ రహదారి పక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించి మరో చోట ఏర్పాటు చేసే ప్రతిపాదనను విరమించుకోవాలన్నారు. ప్రజల మనోభావాలను దెబ్బతీయకుండా అధికారులు వ్యవహరించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ రాష్ట్ర సంఘ నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నరసయ్య, రాస భూమయ్య, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, పొట్ట లక్ష్మణ్, గురు మంతుల సత్తయ్య, బలిజ సంతోష్ కుమార్ ,సామర్ల వేణుగోపాల్, సిరికొండ రాములు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

### కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ మండల కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం పంపిణి చేశారు. కోరుట్ల పట్టణ మరియు కోరుట్ల మండలానికి చెందిన 11 లక్షల 90వేల విలువగల 57 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఫహీమ్, సందయ్య, భాస్కర్ రెడ్డి, మోహన్ రెడ్డి, అతిక్ లతోపాటు నాయకులు, ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త

క్తోరుట్ల పట్టణ 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిట్యాల లక్ష్మీ ్మనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక వార్డులో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రారంభించారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ



రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు మునుముందు మరెన్నో చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుప్పాల ప్రభాకర్, ఆడెపు మధు, సంగ లింగం, యతిరాజం నర్సయ్య, 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిట్యాల లక్ష్మీ ్మనారాయణ, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



స్తన్నబియ్యం పంపిణీ పథకం దేశానికి ఆదర్శమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్, అయిలాపూర్, చిన్నమెట్ పల్లి గ్రామాల్లో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరమాళ్ల సత్యనారాయణ, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, మాజీ ఎంపీటీసీ సభ్యులు గుగ్గిళ్ళ సురేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సురేష్, నాగునూరి గంగాధర్ గౌడ్, రామకృష్ణ, ముక్కెర రాజేష్, గడ్డం హనుమక్క, పద్మ, కాంగ్రెస్ పార్టీ చిన్న మెట్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఆర్మూర్ గంగాధర్, లక్పతి రెడ్డి, ఏం సి డైరెక్టర్ బోల్లె నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టారాజ్యంగా వ్యవహరించే డీలర్లపై చర్యలు తప్పవు

మర్రిగూడ,1ఏప్రిల్,ప్రభాతవార్త:

ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రహసనం చేసేలా ఏ డీలర్ వ్యవహరించినా డీలర్షిప్ రద్దుకు సైతం వెనుకాడే ప్రసక్తి లేదని పౌరసరఫరాలశాఖ ఎన్ఫోర్స్‌మెంట్ డిటి మాచన రఘునందన్ హెచ్చరించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులకు ఓ ప్రకటన విడుదల చేశారు. రేషన్ షాపులకు చేరిన సన్నబియ్యం స్టాక్‌ను పౌరసరఫరాల శాఖ ఆదేశాలు, నిర్దేశాల ప్రకారం పంపిణి చేయాలని ఆయన స్పష్టం చేశారు. కాగా కొందరు డీలర్లు నియమ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయా ప్రాంతాలనుంచి ఫిర్యాదులు వచ్చాయని, ఈ పరిస్థితుల నేపథ్యంలో రేషన్‌ను మా ఇష్టంవచ్చినట్లు నిర్వహిస్తాం అన్న భావన ఉన్నవారు స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని రఘునందన్ సూచించారు. అనే విషయాన్ని ఇప్పటికే డీలర్‌లకు సమాచారం అందించడం జరిగిందని ఆయన తెలిపారు.

# కోరుట్ల వార్త

## రాములవారి కళ్యాణ తలంబ్రాల బుకింగ్ లో దూసుకుపోతున్న కరీంనగర్ రీజియన్ లాజిస్టిక్స్ ఎటిఎం రామారావు

..కోరుట్ల టౌన్, ప్రభాతవార్తా



ములవారి కళ్యాణ తలంబ్రాల బుకింగ్ లో దూసుకుపోతున్న కరీంనగర్ రీజియన్ లాజిస్టిక్స్ ఏటీఎం రామారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం రాముల వారి కళ్యాణ తలంబ్రాలను కళ్యాణం కన్నా ముందు 6 నెలల నుండి గోటితో ఒలిచిన ప్రత్యేక తలంబ్రాలు, రెండు ముత్యాలు ప్రత్యేక విశిష్టత... ఇంతటి విశిష్టత ఉన్న కళ్యాణ ముత్యాల తలంబ్రాలను మన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలందరూ కూడా శ్రీ భద్రాద్రి సీతారాముల కల్యాణ ముత్యాల తలంబ్రాలను బుకింగ్ చేసుకుంటున్నరన్నారు. కార్గో లాజిస్టిక్స్ సేవలను ఆదరిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని, ఇప్పటివరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 6000 రాములోరి కళ్యాణ ముత్యాల తలంబ్రాలు బుకింగ్ అయినాయన్నారు. భద్రాచలంలో ఈ సంవత్సరం ఏప్రిల్ 6న జరగబోవు శ్రీ సీతారాముల వారి కల్యాణాన్ని పురస్కరించుకొని అక్కడకు వెళ్లలేని భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ కార్గో ద్వారా సీతారాముల కల్యాణ తలంబ్రాలను ఇంటి వద్దకే పంపించే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క ప్యాకెట్ కు 151/ రూపాయలు ఆన్లైన్ లేదా అన్ని బస్టాండ్ కార్గో సెంటర్లు, ఏజెంట్ కౌంటర్ల వద్ద గాని బుక్ చేసుకోవచ్చన్నారు

## లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణి

...తహసీల్దార్ బి.శ్రీనివాస్



**మర్రిగూడ,1ఏప్రిల్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలమేరకు మర్రిగూడ మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ బక్క శ్రీనివాస్ మంగళవారం లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రతీ తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్దిదారుడు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు లబ్ది పొందాలని మండల ప్రజలను కోరారు. అదేవిదంగా రేషన్‌బియ్యం పంపిణీలో దుర్వినియోగానికి పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆదేశాలమేరకు సంబందిత అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు, మర్రిగూడ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, మాజీ మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి అనిల్‌రెడ్డి, మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్, మేతరి యాదయ్య, బాలయ్య, వజ్రమ్మ, సత్తిరెడ్డి, మహేందర్, లోకేష్, రవి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెధవాఖాన ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ మండలంలో మహితపూర్ గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా 20 లక్షలతో నిర్మించిన పల్లె దావకాన భవనాన్ని ప్రారంభించి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డు దారులకు ఉచిత సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించి, గ్రామంలో సిఆర్ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 14 లక్షలతో నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి,గ్రామానికి చెందిన 7గురు లబ్దిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 1 లక్ష5 వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్



కుమార్ గారు.మల్లయ్యా సత్తయ్య,కిషన్ రావు,మహేంద్ర బాబు,విజయ్,దాశరతం, ఎమ్మెల్యే మాట్లాడుతూ...నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం.. సన్నబియ్యం పంపిణీనిరుపేదల పాలిట వరం ..సన్న బియ్యం పంపిణీ ద్వారా నిరుపేదలకు నిజమైన ఆహార భద్రత..తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక పల్లె దవాఖానా లు జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు అయ్యాయి.తల్లి పిల్లలకు ,అంటూ రోగాలు,వివిధ పరీక్షలు,టీకాలు వంటి అనేక వ్యాధులకు ఉపయోగం పల్లె దవాఖానా.రోగం వచ్చిన తర్వాత కన్నా రోగం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి అవసరం ఎంతైనా ఉంది.రాష్ట్రం లో 84 లక్షల కుటుంబాలకు ఉపయోగం జగిత్యాల నియోజకవర్గం లో 86వేల కార్డు లు 2 లక్షల మందికి 15 వేల క్వింటాళ్ల బియ్యం తో ఉపయోగం ఉన్నాయి.త్వరలోనే నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తాం..సన్న బియ్యం పంపిణీ పథకం ద్వారా రైతులు సన్న బియ్యం పండించడానికి ప్రోత్సాహకంగా ఉంటుంది..సన్న వడ్ల కు 500 బోనస్ ఇవ్వడం తో రైతులకు మేలు..జగిత్యాల పట్టణం లో 30 కోట్ల తో పనులు జరుగుతున్నాయి అన్నారు..దేశంలోనే తెలంగాణ రాష్ట్రం సంక్షేమం అభివృద్ధి లో దూసుకుపోతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి జితేంద్ర ప్రసాద్,డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మెడికల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రవీందర్,ఎంపీవో సుష్మా,ఏఈ ప్రసాద్, ఆర్ఎంఏ విజయ్ రెడ్డి,అధికారులు, నాయకులు,మహిళలు,రైతులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నెంబర్ వన్ సన్న బియ్యం

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం సన్న బియ్యం పంపిణీ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి రాష్ట్రం అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అద్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు యువజన కాంగ్రెస్ ఎస్సీ సెల్ బీసీ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి పాల్గొన్నారుఅనంతరం మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అద్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కార్యాలయంలో జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఎస్సీ బీసీ సెల్ సభ్యులను అభినందించారువాస్తవంగా లక్ష్మణ్ కుమార్ వారి ప్రజా జీవితాన్ని ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తగా ప్రారంభించారు విద్యార్థి విభాగం నుండి యువజన కాంగ్రెస్ నాయకుడిగా ధర్మారం మండల సభ్యుడిగా ఆనాడు రామగుండం శాసనసభ నుండి మొట్టమొదటిగా పోటీ చేసి ఆశించిన ఫలితం పొందలేనప్పటికీ ఏమాత్రం నిరుత్సాహ పడకుండా అలుపెరుగని పోరాటం చేశారు ఆయన పోరాట స్ఫూర్తిని నేను అభినందిస్తున్నాను అన్నారు వారు రాబోయే భవిష్యత్ కాలంలో రాష్ట్రంలో మంచి గుర్తింపు పొంది రాష్ట్రంలో మంచి నాయకుడిగా ఎదగాలని ఆశిస్తున్నాను అని అన్నారు. జీవన్ రెడ్డి 1 వ తేదీ ఏప్రిల్ 2025 ఒక ప్రత్యేకత సంతరించుకుంది మన విశ్వావసు నామ ఉగాది పండుగ తెలుగు సంవత్సరాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్రంలో ఉన్నటువంటి పేదలకు నిరుపేద వర్గాలకు పట్టెడన్నం అందింపచేయబడె సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆరంభింప చేయడం జరిగిందో మొదట హుజూర్ నగర్ కేంద్రంలో ప్రారంభించారు ఏప్రిల్ 1 వ తేదీ 2025 నాడు రాష్ట్రస్థాయిలో ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలో అన్ని చౌక ధర దుకాణాలలో అన్నింటిలో కూడా మంగళవారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేయడం అది మిత్రులు లక్ష్మణ్ కుమార్ జన్మదినం కావడం దేవుడు ఒక్కొక్కరికి ఒక్కొక్క విధంగా రాసి పెడతారు ఉగాది నాడు ప్రారంభించింది కేవలం హుజూర్ నగర్ మాత్రమే పరిమితం అయిందికానీ ఈరోజుది రాష్ట్రమంతా విస్తరించింది సన్న బియ్యం పంపిణీ ఏ రోజు ప్రారంభింప పడింది అంటే ధర్మపురి శాసనసభ్యులు జగిత్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ జన్మదిన రోజు ఆరంభింప



పడిందన్నారు. నిరుపేద వర్గాలకు సన్న బియ్యం పంపిణీ నిరుపేద వర్గాలకు పంపిణీ చేసే కార్యక్రమం లక్ష్మణ్ కుమార్ జన్మదినం రోజున ఆరంభం జరిగిందని వారి జీవితంలో మిగిలిపోతుందని అన్నారు. ప్రజలకు ఇన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన హర్షం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో జగిత్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ బీర్పూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ యాదవ్ మాజీ ఎంపీపీ రమేష్ బాబు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి రెడ్డి మాది జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గుండ మధు రఘువీర్ గౌడ్ కార్మిక విభాగం అధ్యక్షుడు బొల్లి శేఖర్ జగదీశ్వర్ నర్సన్న విజయ్ ఫిషర్ సెల్ విభాగం అధ్యక్షులు తోపారపు రజనీకాంత్ కాంగ్రెస్ నాయకులు బడుగు రాజేందర్ లైశెట్టి విజయ్ గిరిధర్ తోట నరేష్ రాజేష్ ప్రదీప్ అభి శేఖర్ హరీష్ రాజేష్ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు

# నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

నిరుపేదలకు సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 8వ వార్డు బుడగ జంగాల కాలనీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుదారులకు ఉచిత సన్నబియ్యం పంపిణీ పథకాన్ని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం.. సన్నబియ్యం పంపిణీనిరుపేదల పాలిట వరం ..సన్న బియ్యం పంపిణీ ద్వారా నిరుపేదలకు నిజమైన ఆహార భద్రత..రాష్ట్రం లో 84 లక్షల కుటుంబాలకు ఉపయోగం జగిత్యాల పట్టణం లో 30వేల కుటుంబాలకు లబ్ది చేకూరుతుంది జగిత్యాల నియోజకవర్గం లో 86వేల కార్డు లు 2 లక్షల మందికి 15 వేల క్వింటాళ్ల బియ్యం తో ఉపయోగం ఉన్నాయి.త్వరలోనే నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తాం..సన్న బియ్యం పంపిణీ పథకం ద్వారా రైతులు సన్న బియ్యం పండించడానికి ప్రోత్సాహకంగా ఉంటుంది..సన్న వడ్ల కు 500 బోనస్ ఇవ్వడం తో రైతులకు మేలు..జగిత్యాల పట్టణం లో 30 కోట్ల తో పనులు జరుగుతున్నాయి అన్నారు..ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్,సివిల్ సప్లై డి ఎం జితేంద్రప్రసాద్,కమిషనర్ స్పందన,మాజీ మున్సిపల్ చైర్మన్ లు ఆడువాల జ్యోతిలక్ష్మణ్,గోలి శ్రీనివాస్, తాజా మాజీ కౌన్సిలర్ మల్లవ్వ తిరుమలయ్య, నాయకులు ఎల్ జి రమేష్,గోపి, ఆవారి గంగాధర్,వద్నాల శ్రీనివాస్ భాస్కరరావు, అధికారులు,నాయకులు,ప్రజలు



# జగిత్యాల వార్త

## కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తక్కళ్లపల్లి గ్రామంలో దాసరి లచ్చన్న గౌడ్ ప్రమాదవశాత్తు ఈతచెట్టు పైన నుండి పడి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి వారి వెంట దశరదం దామోదర్ రెడ్డి శ్రీనివాస్ నారాయణ తదితర నాయకులు ఉన్నారు

## కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక మాజీ మంత్రి జీవన్ రెడ్డి అందజేసిన హనుమాన్ భక్త బృందం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో మంగళవారం మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి వెల్దుర్తి గొల్లపల్లి హనుమాన్ భక్త బృందం నిర్వహించే శ్రీరామనవమి శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వాన శుభపత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ, గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల తేదీ పొడగింపు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాల అభివృద్ధియే ధ్యేయంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ, జైన, పార్సి, ఈబీసీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువత, ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకం చేపట్టి దరఖాస్తుల స్వీకరణ చేస్తున్నది. ఇట్టి దరఖాస్తుల స్వీకరణ చివరి తేదీ ఈనెల 4వ తేదీ గా ప్రకటించింది. ఇట్టి చివరి తేదీని ప్రభుత్వం ఈనెల 14వ తేదీ వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని అభ్యర్థులు ఈనెల 14వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని స్థానిక ఎంపిడిఓ స్వరూప తెలిపారు. దరఖాస్తులకు కావలసిన పత్రాలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రాలతో దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు మీసేవ, ఆన్లైన్ సెంటర్ల ద్వారా దరఖాస్తు చేసిన వారు పూరించిన దరఖాస్తు పత్రాలను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని మండల ప్రజా పాలన కేంద్రంలో సమర్పించాలని ఎంపీడీవో స్వరూప తెలిపారు.

## నేత్రదానంతో ఇద్దరికి వెలుగు

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు, వ్యవసాయ కూలీ తోట రాజయ్య (62) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందగా, ఇద్దరికి వెలుగులు అందించేందుకు నేత్రదానం చేశారు. నేత్రాలు దానం చేస్తే మరో ఇద్దరు అందులకు చూపును ప్రసాదించవచ్చని మృతుని కుటుంబానికి బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి పోశం దంపతులు అవగాహన కల్పించారు. దీంతో స్పందించిన కుటుంబ సభ్యులు రాజయ్య నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. సమాచారం తెలుసుకున్న సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కెవస్.వాసు చొరవ తీసుకొని, సకాలంలో ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ పి.ప్రదీప్ నాయక్ సహకారంతో మృతుని నేత్రాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. ఈ సందర్భంగా నేత్రదానం చేయడానికి అంగీకారం తెలిపి ముందుకు వచ్చిన మృతుని కుమారుడు సాగర్, కోడలు నిరోషా, కూతురు స్వరూప, అల్లుడు ప్రభాకర్ తోపాటు నేత్రదానం చేయించేలా కుటుంబ సభ్యులను ఒప్పించిన బిజెపి రామగుండం నియోజకవర్గం ఇన్చార్జి కందుల సంధ్యారాణిపోశం సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి భీష్మచారి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్ తదితరులు అభినందించారు.

# మండలంలో మట్టి మాఫియా

**-చూసి చూడనట్లు అధికారులు**
**-లక్షల్లో ప్రభుత్వ ఆదాయానికి గండి**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :





మట్టి మాఫియా అడ్డా అదుపూ లేకుండా కార్యకలాపాలు సాగిస్తోంది. మట్టి అక్రమ తవ్వకాలతో రూ.లక్షల్లో దండుకుంటున్నారు. మండలంలోని ఎర్దండి, మూలరాపూర్ గ్రామలలో మట్టి వ్యాపారులు పొలంలో నుంచి అధికారుల అనుమతులు లేకుండా ప్రతిరోజూ వేల రూపాయల విలువైన మట్టి రవాణా జరుగుతుంది. ధనార్జనే ధ్యేయంగా సామాన్యుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ సామాన్యులను దోపిడీ చేస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు రైతులు తమ వ్యవసాయ భూములు సారవంతం చేసేందుకు ఈ మట్టిని తరలిస్తున్నారు. వారి అవసరాలను ఆసరాగా చేసుకుని వారి దగ్గర డబ్బులు దండుకుంటున్నారు. రైతుల నుంచి ఒక ట్రాక్టర్ ట్రిప్పుకు 1000 నుంచి1500, ఒక టిప్పర్ కు 2500 నుంచి 3000 వరకు మట్టిని అమ్ముకుంటూ రవాణా ఖర్చులు అదనంగా దోచుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుం డటంతో మాఫియా ఆగడాలకు అంతులేకుండా పోతోంది. ఎలాంటి అనుమతులు లేకపోయినా లక్షల విలువైన మట్టిని తరలిస్తున్నారు.చూసి చూడనట్లుగా అధికారులు అధికారులు మాత్రం తమ బాధ్యత కాదంటూ చూసి చూడనట్లు వ్యవహరించడం పై అధికారుల ఆంతర్యం ఏమిటనేది బహిరంగ రహస్యం. కొద్ది రోజులుగా మట్టి అక్రమ తవ్వకాలు జరుగుతున్నా అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం పట్ల స్థానికులు అధికారుల తీరుపై చర్చించుకుం టున్నారు. కొందరు మట్టి వ్యాపారులు అధికారులను, రాజకీయ నాయకులను ప్రసన్నం చేసుకుని తమకు ఎదురే లేదన్న ధోరణిలో తమ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. మట్టి అక్రమ తవ్వకాలు జరుగుతున్న ఏ స్థాయిలోను పట్టించుకునే నాథుడే కరువయ్యారు. అక్రమ వ్యాపార స్రామాజ్యాన్ని కొందరు వ్యాపారులు తమను ఎవరూ నియంత్రించలేరన్న ధీమాను ప్రదర్శిస్తున్నారు. మండలంలో మట్టి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుది. నియంత్రణ లేని వాహనాల అతివేగం..మట్టి అక్రమ రవాణా చేసే ట్రాక్టర్ల వేగానికి ఇతర వాహనదారులు ఆందోళనకు గురవుతున్నారు. ఎక్కువ ట్రిప్పులు పోయాలని అత్యుత్సాహంతో అత్యంత వేగంగా ట్రాక్టర్లను నడుపుతున్నారు. ఈ క్రమంలో ప్రమాదాలు జరుగుతాయనే ఆరోపణలు, ఆందోళన వ్యక్తమవుతుంది. మట్టి రవాణా చేసే పలు ట్రాక్టర్లకు కనీసం సరైన డాక్యూమెంట్స్ కూడా లేవనే ఆరోపణలు ఉన్నాయి. ప్రధానంగా వాహనాలకు సంబందించిన ఇన్సూరెన్స్ పత్రాలు కూడా లేకపోవడంతో ప్రమాద సమయంలో భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఫిట్‌నెస్ లేని వాహనాలను కూడా మట్టి రవాణాకు వినియోగిస్తున్నారని, ఫిట్నెస్ లేని వాహనాలు, వారి డ్రైవింగ్ లైసెన్సులను సరి చూసి, వారి దగ్గర సరియైన పత్రాలు లేని ఎడల వారిపైన చర్యలు తీసుకోవాల్సన అవసరం ఉంది. అలాగే మైనర్లు సైతం ట్రాక్టర్లు నడుపుతున్నారు. మొత్తంగా ఇటు అధికారులు, అటు రాజకీయ నాయకుల అండదండల నేపథ్యంలో అక్రమ మట్టి వ్యాపారం భారీ స్థాయిలో కొనసాగుతోందిని ఆరోపణలు లేకపోలేదు.పై విషయమై ప్రభాతవార్త విలేఖరి తాహసీల్దార్ ప్రసాద్ కు ఫోన్ చేయగా స్పందించలేదు, అలాగే ఆర్ఐ రమేష్ లను వివరణ కోరెందుకు ఫోన్ చేయగా ఆయన కూడా స్పందించకపోవడం గమనార్హం.

# ప్రభుత్వ పథకాల అమలులో అధికారులదే కీలక బాధ్యత

**టిపిసిసి నాయకులు కొమిరెడ్డి కరంచంద్**

మెట్పల్లి అర్బన్ ప్రభాత వార్త:

ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించే కీలక బాధ్యత అధికారులదేనని, దీనికి వారంతా చిత్తశుద్ధితో కృషి చేయాలని టిపిసిసి నాయకులు కొమిరెడ్డి కరంచంద్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం మెట్పల్లిలోని ఆయన నివాస ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం పౌరసరఫరాల సరుకులను పంపిణీ చేయడంలో భాగంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం అర్హులైన లబ్ధిదారులు రేషన్ దుకాణంలో పొందాలని అన్నారు. అలాగే విధి నిర్వహణలో ఉన్న అధికారుల పట్ల అనుచితంగా ప్రవర్తించిన వారెవరైనా తమ దృష్టికి తేవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలతో పాటు.. విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం చారిత్రాత్మకమైన ఘట్టమని అభివర్ణించారు. సీఎం రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్ల అమలుకు తీర్మానం చేసి అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టడం పై యావత్ తెలంగాణ బిసి లోకం హర్షం వ్యక్తం చేసిందని ఇందుకు కరంచంద్ సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రిజర్వేషన్లు అమలులో న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి సహకరించేలా సత్వర చర్య కు ఉపక్రమించాలని కోరారు. ప్రస్తుత వేసవి కాలంలో మునిసిపాలిటీలతోపాటు మండలాలలోని పలు గ్రామాలలో త్రాగునీటి సరఫరాకు అవరోధాలు ఎదురవుతున్నాయని, నీళ్ల అందించడంలో ఎదురవుతున్న లోపాలను అధికారులు గుర్తించి, యుద్ధ ప్రాతిపదికన సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి



లింగం, సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్, మాజీ వార్డు కౌన్సిలర్ యామ రాజయ్య, న్యాయవాదులు సురభి అశోక్, పొట్ట రాజేశ్వర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పెంట ప్రణయ్, నాయకులు బర్ల వంశీ, షేర్ రాజు, గొల్ల తిరుపతి, తాండ్ర నర్సయ్య పొన్నాల ఎల్లేష్, తేలు నరేష్, కంతి హరికుమార్ పాపేష్, బండి నాగరాజు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన గౌడ సంఘం అధ్యక్ష కార్యవర్గానికి సన్మానం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:

మెట్పల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పూదరి సుధాకర్ గౌడ్, ఉపాధ్యక్షులు చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ కార్యవర్గ సభ్యులను ఇటీవల నూతనంగా ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమిరెడ్డి కరమ్,టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజిత్ రావులు మంగళవారం మర్యాదపూర్వకంగా వేర్వేరుగా కలిసి వారిని పూలమాల శాలువులతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు లేకుండా ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేయాలని అధ్యక్ష కార్యవర్గ సభ్యులను సూచించారు. మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కూన గోవర్ధన్, గుండావేని ప్రణయ్ గౌడ్ ,పొన్నం శ్రీనివాస్ గౌడ్, గొట్టిపర్తి రాజేందర్ గౌడ్ ,బక్కూరి రమేష్ ,పుల్ల చిన్నయ్య గౌడ్, ముంజ సత్య నారాయణ గౌడ్ చిన్న అంజా గౌడ్ సుద్దాల వెంకటి జోగినిపల్లి రాజేశ్వర్ వన్నెల శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ యమ



రాజయ్య ఎర్రోళ్ల హనుమాన్లు గీత కార్మిక సభ్యులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## పేద ప్రజల ఆకలి తీర్చడానికే సన్నబియ్యం

**కాంగ్రేస్ పార్టీ రాష్ట నాయకులు కృష్ణారావు**

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పేద ప్రజల ఆకలి తీర్చుడానికే కాంగ్రేస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ చేపట్టిందని కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మెట్పల్లి పట్టణంలో రేషన్ షాప్ లో ప్రజలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం పార్టీ సీనియర్ నాయకుడు కొమిరెడ్డి కరం తో కలిసి కృష్ణారావు ప్రారంభించారు.అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం,నాయకులు ఎర్రోళ్ల హనుమాండ్లు,యామ రాజయ్య, యూత్ కాంగ్రేస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, సేవా దళ్ జిల్లా అధ్యక్షుడు నాయిని సురేష్, యువజన కాంగ్రేస్ నియోజకవర్గ అధ్యక్షుడు పెంట ప్రణయ్,తాళ్లపల్లి శ్రీనివాస్, పొట్ట రాజేశ్వర్,జాజర్ల రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అడ్లూరి జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:





ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు, డిసిసి అధ్యక్షులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణకుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం టీపీసీసీ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ ఆధ్వర్యంలో మెట్పల్లి లోని ఆయన నివాసంలో కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే అడ్లూరి లక్ష్మణకుమార్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి రైసుద్దీన్, సీనియర్ న్యాయవాదులు సురభి అశోక్, ఎలుముల రాంబాబు, శంకర్, సాయి కృష్ణ, ప్రతాప్, వంగ వేణు పార్టీ నాయకులు,తేలు నరేష్, పరంధాములు, జవిడి రాజారెడ్డి, ఆసిఫ్, కలీం, పాపేష్, శంకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ముఖిమ్ తదితరులు పాల్గొన్నారు.

**మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆధ్వర్యంలో..**

ప్రభుత్వ విఫ్,జగిత్యాల డీసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మన్ కుమార్ జన్మదినం సందర్బంగా టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు కార్యాలయంలో మెట్టుపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కూన గోవర్ధన్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్టేట్ కిసాన్ సెల్ కోర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, ఫీసర్మెన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ రుత్తనారాయణ,కాంగ్రేస్ టౌన్ మాజీ అధ్యక్షులు ఖుతుబుద్దిన్,మల్లాపూర్ మండల అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, సేవాదళ్ స్టేట్ సెక్రెటరీ అందేమారుతీ, కోరుట్ల యూత్ కాంగ్రేస్ వైస్ ప్రెసిడెంట్ వికాస్, జాఫర్, గంగాధర్, శ్రీకాంత్, కాంగ్రేస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా పాలనలో అర్ధరాత్రి అక్రమ అరెస్టులు

వీర్నపల్లి ప్రభాత వార్త

వీర్నపల్లి మండల స్థానిక పోలీసులు మంగళవారం రోజు డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపెల్లి మనోజ్ కుమార్ ను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన (బీదిగే) నాలుగు వందల ఎకరాల భూమి అమ్మకాన్ని ఆపాలని చేసే పోరాటంలో భాగంగా నిరసన కార్యక్రమలకు వెళ్లకుండా ఉదయం 4 గంటలకు అక్రమ అరెస్ట్ చేయడం జరిగింది ఈ సందర్భంగా డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన నాలుగు వందల ఎకరాల ప్రభుత్వ భూమిని వేలం వేయొద్దని ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ఎస్ ఎఫ్ ఐ, డి వై ఎఫ్ ఐ విద్యార్థి సంఘ నాయకులను పోలీసులచే అక్రమంగా అరెస్టు చేయించడం సిగ్గు చేటని అధికార బలంతో



యూనివార్సిటీ భూములు అమ్మాలేరని అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాలను ఆపలేరని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు ప్రభుత్వాం అమ్మకుండా రక్షయించు కుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు

## పని ప్రదేశంలో కూలీలకు అన్ని వసతులు కల్పిస్తున్నాం

వీర్నపల్లి ప్రభాత వార్త

మండలంలోని బావుసింగ్ నాయక్ తండా గ్రామంలో మంగళవారం రోజు మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చూట్ గల్లి ప్రాంతంలో కందకాల పని ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా పని క్షేత్రా సహాయకులు అజ్మీరా రాజునాయక్ మాట్లాడుతూ మంగళవారం నుండి ప్రారంభించిన పనికి సుమారు 120 మంది పనికి వచ్చారని పని ప్రదేశంలో కూలీలు పని చేసే సమయంలో సేదా తీరడానికి నీడ టెంట్, ఫస్టాయిడ్ కిట్,కూలీలకు మంచినీరు సరిపోకపోతే నీటి వసతి కల్పించినట్టు తెలిపారు కూలీలు ఉదయం 7 గంటల వరకు పనులకు వచ్చి ఎండ తీవ్రతారం కాకా ముందే పనులు ముగించుకొని త్వరగా వెళ్లాలని అన్నారు



ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో ఉంచుతున్నట్టు తెలియజేశారు ఈ కార్యక్రమంలో లింగమూర్తి, ఉపసర్పంచ్ రాజు నాయక్,రవి, పత్య, పంతులు, నాజు, అభిలాష్, పరమేష్, నవీన్,బాబు, రాజు, లాల్సింగ్, సీతారాం, దర్శింగ్, నంద్యా, నాజం మెట్ బానోత్ లింబ్రి మహిళ కూలీలు ఉన్నారు

## ప్రభుత్వ ఆర్డర్ చీరలకు కార్మికులకు కూలి పెంచాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



ప్రభుత్వ ఆర్డర్ చీరలకు సంబంధించి పవర్లూమ్ కార్మికులకు వార్పిన్ , వైపని కార్మికులకు మెరుగైన వేతనాలు , కూలీ నిర్ణయించి సిఐటియు పవర్ లూమ్ డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో పవర్ లూమ్ కార్మికులు మంగళవారం ర్యాలీని సిరిసిల్ల నేతన్న చౌక్ వద్ద తమ డిమాండ్లను పరిష్కరించాలని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు . సంబంధిత అధికారులు ప్రభుత్వం జోక్యం చేసుకొని చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింప చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు . ప్రభుత్వం యజమానుల పక్షాన కాకుండా కార్మికుల పక్షాన వేతనాన్ని కూలీని పెంచి కార్మికులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కోడం రమణ, సహాయ కార్యదర్శి అన్నల్దాస్ గణేష్ , పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుండు రమేష్ , వార్పిన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సిరిమల్ల సత్యం , వైపని వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కుమ్మరి కుంట కిషన్ నాయకులు కుడిక్యాల కనకయ్య , ఒగ్గు గణేష్ , ఉడుత రవి , సబ్బని చంద్రకాంత్ , ఎక్కల్ దేవి జగదీష్ , బెజుగం సురేష్ , భాస శ్రీధర్ , శ్రీకాంత్ , సదానందం , రవీందర్ , రాజమల్లు , వేణు , శ్రీనివాస్ , రాము , వెంకటేశ్వర్లు , శేఖర్ , సతీష్ , తిరుపతి , రమేష్ , దామోదర్ , అంబదాస్ , నర్సయ్య , పోచమల్లు పెద్ద ఎత్తున పవర్లూమ్ , వార్పిన్ , వై పని కార్మికులు పాల్గొన్నారు

## ముస్తాబాద్ శ్రీ వాణి పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

ముస్తాబాద్ ఏప్రిల్ 01 ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీవాణి స్కూల్ యాజమాన్యం గంగోని శ్రీకాంత్ ఆధ్వర్యంలో ముస్తాబాద్ పట్టణంలోని శ్రీవాణి పాఠశాల ఆవరణంలో అంగరంగ వైభవంగా చిన్నారి పిల్లలతో డాన్సులు సాంస్కృతి కార్యక్రమాలతో చిన్నారి పిల్లలు అలరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



ప్రతి విద్యార్థినులు చదువుతోపాటు సాంస్కృతిక పరీక్ష పోటీల్లో ముందుకు వెళ్లి విజయం సాధించాలని కోరారు. ప్రతి సంవత్సరం ఇలాంటి వినోద కార్యక్రమాలు చిన్నారి పిల్లలతో సాంస్కృతిక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. శ్రీవాణి స్కూల్ పట్టణంలోని మొదటి స్థానంలో చదువులోనూ పరీక్షల్లోనూ ముందంజులో ఉన్నదని తెలిపారు. ఈ శ్రీవాణి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులను తల్లిదండ్రులు పాఠశాలలో చేర్పించాలని కోరారు 2025 ఆర్థిక సంవత్సరం జూన్ అడ్మిషన్స్ స్టార్ట్ అయినవని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి పాఠశాల యజమాన్యం గంగోని శ్రీకాంత్. ఇంచార్జ్ తాళ్ల రవీందర్ రెడ్డి, ఎంఈఓ నిమ్మ రాజిరెడ్డి , ఎస్సై సిహెచ్ గణేష్ , పట్టణ ప్రజా ప్రతినిధులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు విద్యార్థిని విద్యార్థులు. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉమామహేశ్వరి కళ్యాణం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఉమామహేశ్వరి కళ్యాణ మహోత్సవం మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. ఉగాది ఉత్సవాలను పురస్కరించుకొని విశ్వ బ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా జరిపించారు. గత 32 సంవత్సరాలుగా అమ్మవారి కళ్యాణ మహోత్సవాన్ని జరిపిస్తున్నట్లు ఈ సందర్భంగా మనుమయ సంఘ నాయకులు తెలిపారు. కళ్యాణ మహోత్సవం అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రము ఉమామహేశ్వరులను గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారికి మంగళ హారతులు సమర్పించారు.

# సిరిసిల్ల వార్త

## రైతు భరోసా ఇవ్వకుండా కాంగ్రెస్ రైతులను మోసం చేస్తుంది.

తంగళ్ళపల్లి,ప్రభాత వార్త.



.ఇందిరమ్మ గరీబ్ హటావో అంటే కాంగ్రెస్ ప్రభుత్వం గరిబ్ ఆజావో అన్నట్టుగా పాలన చేస్తుందని తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల యూత్ నాయకుడు కదారి నవీన్ రెడ్డి నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ఆలోచనలతో వ్యవసాయం పండుగగా మారి రైతులు సుభిక్షంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న రైతు భరోసా ఇవ్వకుండా దగా చేస్తుందని, ఏప్రిల్ ఫస్ట్ కు ఇస్తానని చెప్పి ఇవ్వలేదని రైతులందరినీ ఏప్రిల్ ఫూల్ సీఎం రేవంత్ రెడ్డి చేశారని అర్థం అయిందని పేర్కొన్నారు. రైతు భరోసా జిల్లా మొత్తానికి 12 కోట్లు మంజూరు చేస్తే బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క తంగళ్ళపల్లి మండలానికి 11 వేల 950 మంది రైతులకు,12 కోట్ల 69 లక్షల మంజూరు చేసిన ఘనత కేసీఆర్ అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేర్చే వరకు విడిచి పెట్టే ప్రసక్తే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకపెల్లి తిరుపతి, బేంద్రం పవన్ రెడ్డి, తౌటి శివ, ఉమా శంకర్, సాయి, శివ, వినయ్ తదితరులు పాల్గొన్నారు..

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

.ముస్తాబాద్ ఏప్రిల్ 01

సిరిసిల్ల జిల్లా లోని ముస్తాబాద్ మండల కేంద్రంలో గత నెల 18 వ తారీఖున మరణించిన పేదింటి ముదిరాజు యువకుడు అన్నావేని గురుకు సత్యం కుటుంబానికి నేనున్నాను మీకు తోడుగా అంటూ ముదిరాజ్ సోషల్ మీడియా మిత్రులు అందించిన ఆర్థిక



సహాయం 10 వేల రూపాయలు మరియు 50 కేజీ ల బియ్యం ఎస్ఐ సిహెచ్ గణేష్ మరియు ముదిరాజ్ మండల నాయకుల చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం కార్యదర్శి గొడుగు శంకర్, మండల మత్స్య శాఖ డైరెక్టర్ గాడిచర్ల దేవయ్య, మండల ముదిరాజ్ సంఘం కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ లు,గజ్జెల రాజు, కంచం నరసింహులు, సహాయ కార్యదర్శి గీస భిక్షపతి, మండల ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు, పిట్టల విఠల్, అన్నామేని రాములు,జాల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణి ప్రారంభించినలెంకల లక్ష్మన్

వీర్నపల్లి ప్రభాత వార్త //



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కొరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పంపిణి రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పథకాన్ని మండల కేంద్రంతో పాటు బావుసింగ్ నాయక్ తండా, భూక్యా తండా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్ గౌడ్, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్ తో కలిసి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లెంకల లక్ష్మన్ యాదవ్ ప్రారంభించారు వీర్నపల్లి మాజీ సర్పంచ్ పాటి దినకర్,భూక్యా మదన్, భూక్య సంతోష్, సంతోష్ నాయక్ జాజ్జరి నాగరాజు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు ఉన్నారు

# 2024!!25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి ఆర్జీ Iలో 100.5శాతం బొగ్గు ఉత్పత్తి

## ఆర్జీ I జిఎం డి.లలిత్ కుమార్

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

202425 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి ఆర్జీ 1లో 49,40,000 టన్నులకు గాను 49,64,514 టన్నులతో 100.5శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ తెలిపారు. మంగళవారం సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వార్షిక, మాస బొగ్గు ఉత్పత్తి వివరాలను




వెల్లడిరచారు. 2024!!25 ఆర్థిక సంవత్సరం చివరి మాసం మార్చిలో 4,47,600 టన్నులకు గాను 7,42,748 టన్నులతో 166శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తిలో ఆర్జీ 1 ఏరియా మూడవస్థానంలో నిలిచిందని తెలిపారు. మొదటి స్థానంలో 104.2శాతం బొగ్గు ఉత్పత్తితో ఆర్జీ 3 ఏరియా నిలువగా, 103.5శాతం బొగ్గు ఉత్పత్తితో ఇల్లందు ఏరియా రెండవ స్థానంలో, 100.5శాతం బొగ్గు ఉత్పత్తితో ఆర్జీ 1 ఏరియా మూడవస్థానంలో నిలిచినట్లు వివరించారు. సమష్టి కృషి ఫలితంగా బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేధించినట్లు, ఇదే స్ఫూర్తితో రానున్న 2025!!26 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాలను మరింత చేధిస్తామని అన్నారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించిన ఏరియాలోని ఉద్యోగులను, అధికారులను, నాయకులను అభినందించారు. ఆర్జీ 1 ఏరియాలో మెడికల్ ఇన్‌వాలిడేషన్, ఎన్‌సిడబ్ల్యుఎ కింద ఇప్పటి వరకు 1837 మందికి కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు కల్పించడం జరిగిందని, ఎల్ఎస్‌పి, ఎఎంసి కింద 94 సెటిల్ చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఓటూ జిఎం గోపాల్‌సింగ్, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, ఎస్‌డి వరప్రసాద్, పర్సనల్ మెనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హన్మంత రావు, ఇతర అధికారులు ధనలక్ష్మి ృ బాయి, రాజన్న, వీరారెడ్డి తదితరులున్నారు.

# ఎబికెఎంఎస్ బిఎంఎస్ ఇన్‌ఛార్జిల నియామకం

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ సంఫ్!! భారతీయ మజ్దూర్ సంఫ్ (ఎబికెఎంఎస్!!బిఎంఎస్) దేశవ్యాప్త బొగ్గు గని కార్మికుల సమస్యల సాధన కొరకు బొగ్గు పరిశ్రమల ఇన్‌ఛార్జి, జాతీయ సేఫ్టీ కమిటీ సభ్యులు కొత్త కాపు లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు యూనియన్ ప్రధాన కార్యదర్శి సుజిత్ సింగ్ ఇన్‌ఛార్జిలను ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రిత్వ శాఖ సమన్వయ కోఆర్డినేషన్ కమిటీలో సింగరేణి విభాగం హైదరాబాద్ నుంచి పులి రాజారెడ్డి, సంస్థాగత ఇంటర్నల్ ఆడిటర్స్ సింగరేణి విభాగం హైదరాబాద్ నుంచి మంద రమాకాంత్ నియమితులు కాగా, అధికార ప్రతినిధులు, మీడియా ఇన్‌ఛార్జిలుగా సింగరేణి విభాగం నుంచి సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఫ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య నియమితులయ్యారు. అదేవిధంగా సేఫ్టీ కమిటీ సభ్యులుగా సింగరేణి విభాగం నుంచి నాతాడి శ్రీధర్ రెడ్డి, లీగల్ సెల్‌కు సింగరేణి విభాగం హైదరాబాద్ నుంచి పులి రాజారెడ్డి, కొత్తగూడెం నుంచి పి.మాధవ నాయక్, మెడికల్‌లో సింగరేణి విభాగం కొత్తగూడెం నుంచి పి.మాధవ నాయక్, పెన్షనర్స్ సింగరేణి విభాగం హైదరాబాద్ నుంచి మండా రమాకాంత్‌లను నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బొగ్గు గని కార్మికుల సమస్యల సాధన నిరంతరం కృషి చేస్తూ, కార్మికులకు మెరుగైన సేవలు అందిస్తామని పేర్కొన్నారు.



# ఉద్యోగులను అభినందించిన జిఎం

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గని ఉద్యోగులను, అధికారులను



జిఎం డి.లలిత్ కుమార్ అభినందించారు. మార్చి నెల నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించి 113శాతం బొగ్గు ఉత్పత్తి, డిస్పాచ్ 128శాతం సాధించి, సింగరేణిలోనే అన్ని గనులలో అధిక స్పెషల్ ఇన్‌సెంటివ్ పొందడం పట్ల మంగళవారం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 11వ గని ఏజంట్ సి.శ్రీనివాస్, మెనేజర్ బి.మల్లేశం, గ్రూప్ ఇంజనీర్ బి.రాందాస్, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోశం, సేఫ్టీ ఆఫీసర్ ఎం.మల్లేష్, ఫిట్ ఇంజనీర్ డి.రాకేష్, గని ఫిట్ సెక్రటరీ నాయిని శంకర్ తదితరులున్నారు.

# ఎఐటియుసి నాయకుల అభినందనలు

*గోదావరిఖని, ప్రభాతవార్త*

.సింగరేణి ఏరియా హాస్పిటల్ డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్‌కు సిఎంఓగా ప్రమోషన్ వచ్చిన సందర్భంగా గుర్తింపు సంఘం ఎఐటియుసి నాయకులు మంగళవారం కలిసి పూల బొకె అందించి, శాలువా కప్పి




ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, ఎఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎ గౌస్, నాయకులు మాదన మహేష్, సంకె అశోక్, రంగు శ్రీను, బోగె సతీష్ బాబు, దొంత సాయన్న, సిర్ర మల్లికార్జున్, దాసరి అనిల్, వేముల అశోక్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూడి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, బండి మల్లేష్, దాసరి శ్రీనివాస్, రెడ్డి వెంకట స్వామి, ఇజ్జగిరి రాజు, రాజిరెడ్డి, ఎవిఎస్ ప్రకాష్, బి.సమ్మయ్య, అనిత, అటికేటి రాజు, దొరగండ్ల మల్లయ్య, నంది నరేష్, పెరుమాండ్ల రమేశ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టుకు నీరు అందించిన ఎమ్మెల్యే కు పాలాభిషేకం.

*ఓదెల ప్రభాతవార్త.*

ఓదెల మండలంలోని గూడెం గ్రామంలో దీ 86 కెనాల్ ద్వారా నీళ్లు చివరి ఆయకట్టు అయినా గూడెం గ్రామానికి కాలువ నీళ్లు పుష్కలంగా రావడంతో రైతులందరూ పంటలకు కెనాల్ నీళ్లు కట్టుకున్న సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం చివరి ఆయకట్టుకు నీళ్లు అందించినటువంటి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు గూడెం గ్రామ రైతులందరూ కలిసి ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ఒక గుంట భూమి కూడా పంటలు ఎండిపోనియా అని చెప్పిన విధంగా నీళ్లు అందించినటువంటి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావుకు రైతులందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిట్ల రామ్, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిప్పారపు ప్రభాకర్, శ్రీ అభయాంజనేయ స్వామి టెంపుల్ చైర్మన్ ఉప్పుల ప్రశాంత్, కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ తిప్పారపు అభిలాష్, కర్ర శ్రీధర్, కామని శ్రీనివాస్, కాదాసి ప్రశాంత్, వీరముష్టి సూర్య తేజ, ఆరెల్లి వీరయ్య గ్రామ రైతులు పాల్గొన్నారు



# వెంకట్రావుపల్లి క్రికెట్ క్లబ్ కి టీ షర్ట్ స్పాన్సర్ షిప్

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి క్రికెట్ క్లబ్ కి రిటైర్డ్ ఎంఈఓ సి. రామరాజు టీ షర్ట్ స్పాన్సర్షిప్ ను అందజేశారు. ఇంతకు ముందు కూడా



గతంలో ఒక క్రికెట్ కిట్టు, వాలీబాల్ ప్లేయర్స్ కి వాలీబాల్స్, ఇంకా గ్రామస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో కూడా బహుమతులను అందజేశారు. మంగళవారం నర్సాపూర్ లో క్రీడాకారులు మొదటి మ్యాచ్ గెలవడం జరిగింది. ఇలా మాకు ఎప్పుడు వెన్నంటే ఉంటూ సపోర్ట్ చేసే రామరాజుకి మా యువకుల అందరి తరపున, మా క్రీడాకారులందరి తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు..

## పెండింగ్ కేసులను తక్షణమే పూర్తి చేయాలి..

## నిజాయితీగా ఉద్యోగం చేపట్టాలి..

## కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

*మానకొండూర్,ప్రభాతవార్త:*

రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పోలీస్ సిబ్బందికి సూచించారు. మంగళవారం మానకొండూర్ పోలీస్ స్టేషన్ కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం ఆకస్మికంగా తనిఖీ



చేపట్టారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాల వివరాలు, రికారులను, అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నిర్వహణ నమోదైన కేసుల వివరాలు సి సి టి ఎన్ ఎస్ లో పొందపర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. మానకొండూరు పరిధిలోని అన్ని గ్రామాలను సెక్టార్లుగా సెక్టార్లుగా విభజించి వాటికి గ్రామ పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లో నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుల్ లకు పోలీస్ విధి నిర్వహణ పట్ల సూచించారు. పోలీస్ స్టేషన్లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలని తెలిపారు, రికార్డ్ నిర్వహణ, సి సి టి ఎన్ ఎస్, కోర్టు డ్యూటీ, డ్రంకన్ డ్రైవ్, బీట్, పెట్రోలింగ్, సమాన్లు మొదలగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. అంతేకాకుండా పోలీసు ఉద్యోగంలో నిజాయితీ క్రమశిక్షణ సమయపాలన తప్పనిసరి పాటిస్తూ ప్రజలకు సేవలు అందించాలన్నారు. విధి నిర్వహణలో పోలీసులు నిరక్ష ్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని సిపి గౌస్ఆలం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపి వెంకటస్వామి, మానకొండూరు సిఐ లక్ష్మీ ృనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# మరణించిన వారి కుటుంబానికి సహాయం చేసిన రాహుల్ గౌడ్.

*ఓదెల ప్రభాతవార్త.*

ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన పాల పోచమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు సిరిసేటి రాహుల్ గౌడ్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి బియ్యం వితరణ చేసి వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య గడ్డం ఓదెలు తదితరులు పాల్గొన్నారు

## వ్యాయామ ఉపాధ్యాయ కార్యవర్గాన్ని అభినందించిన నరేందర్ రెడ్డి

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

వ్యాయమ ఉపాధ్యాయ వృత్తి చాలా విశిష్టమైనదని, విద్యార్థుల మనోవికాసానికి ఎంతో తోడ్పాటునందిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తపల్లిలోని



అల్ఫోర్స్ బాలుర రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో కరీంనగర్ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గ అభినందన సభకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. వ్యాయామ ఉపాధ్యాయుల యొక్క పాత్ర ఎనలేనిదని,వారి ద్వారా సమాజంలో క్రీడాభివృద్ధి జరుగుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు.ముఖ్యంగా విద్యార్థులను వివిధ రంగాలలో విజేతలుగా తీర్చిదిద్దడానికి వారు చేసే అటువంటి కృషి చాలా ప్రశంసనీయమైనదని ఆన్నారు. అన్ని రకాలుగా వనరులను కల్పించి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమా విద్య ఉపాధ్యాయులు గిన్నె లక్ష్మణ్, నరసయ్య, బన్సీలాల్ , పోతన శ్రీనివాస్,వీరన్న, ఎస్. రమేష్, హరికిషన్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం

కరీంనగర్,టౌన్ ప్రభాతవార్త:

కరీంనగర్ పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనీలో సన్నం బియ్యం పంపిణీ పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ప్రజా పాలన ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు.తెలంగాణ వ్యాప్తంగ దాదాపు 17263 రేషన్



దుకాణలాలో 2 లక్షల 91 వేల రేషన్ కార్డులకు దాదాపు లక్ష91 వేల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిని కార్యక్రమానికి మంగళవారం శ్రీకారం చుట్టనున్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా 17263 రేషన్ షాప్ లాలో ప్రారంభం అవుతుందన్నారు. ప్రభుత్వానికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దన్యవాదాలు తెలిపారు. పేదలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్,మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం అందిస్తున్నమని అన్నారు.దాదాపు 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని.తెలిపారు.సన్న వడ్ల రైతులకు 500 బోనస్ , మహిళా సంఘాలకు వడ్డీలేని లేని రుణాలు అందించామన్నారు.ఇందిరమ్మ ఇల్లు మంజూరు,త్వరలోనే అర్హులైన వారందరికీ నూతన రేషన్ కార్డు ఇచ్చే కార్యక్రమం జరుగుతోందన్నారు.దొడ్డు బియ్యం వస్తె దానిని తీసుకొని పరిస్థితి ఉండేదనీ అన్నారు.రాజీవ్ యువ వికాసం ద్వారా ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ ద్వారా 50 వేల నుండి 4 లక్షల వరకు స్కీమ్స్ ఉపయోగించుకోండనీ తెలిపారు.50 వేల వరకు ఫ్రీగా 4 లక్షలకు 70 శాతం సబ్సిడీ ఇస్తుందనీ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.



## శాతవాహన యూనివర్సిటీకి 'లా కాలేజీ'ని మంజూరు చేయండి

### కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ కు బండి సంజయ్ వినతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ లోని శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో లా కాలేజీ (న్యాయ కళాశాల) అనుమతి ఇవ్వాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ ను మంగళవారం కోరారు. శాతవాహన వర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్,మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావులతో కలిసి బండి సంజయ్ మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి అర్జున్ మేఘ్వాల్ ను కలిసి ఈ మేరకు



వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ లో అరగంటకుపైగా కేంద్ర మంత్రితో భేటీ అయ్యారు. శాతవాహన వర్శిటీ పరిధిలో వచ్చే విద్యా సంవత్సరానికిగాను 120 మందితో (రెండు సెక్షన్లతో కలిపి) లా కాలేజీని నడిపేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ప్రభుత్వానికి గతంలో విజ...ప్తి చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వర్చువల్ ద్వారా తనిఖీ నిర్వహించిన బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వివరణలతో కూడిన నివేదిక కోరిందని పేర్కొన్నారు. బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు వివరణాత్మక నివేదికను పంపామని తెలిపారు. దీనిని ద్రుష్టిలో ఉంచుకుని మూడేళ్ల లా కోర్సుకు అనుమతి ఇవ్వాలన్నారు. బండి సంజయ్ వినతికి సానుకూలంగా స్పందించిన అర్జున్ మేఘ్వాల్ అందుకు అనుగుణంగా శాతవాహన వర్శిటీకి అనుబంధంగా సాధ్యమైనంత తొందర్లో లా కాలేజీకి అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. అట్లాగే రాబోయే విద్యా సంవత్సరం(202526) నుండే లా కాలేజీ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కేంద్ర మంత్రి ఆదేశించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గంగుల



కమలాకర్ కరీంనగర్ నియోజకవర్గానికి చెందిన 136 మంది లబ్ధిదారులకు సుమారు 33 లక్షల 29,500 విలువ గల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.




## మండలం లో అన్ని గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ

చిగురుమామిడి, ప్రభాతవార్త:

చిగురుమామిడి మండలం లోని పదిహేడు గ్రామాల్లో మంగళవారం రోజున అన్ని చౌక ధరల దుకాణల్లో సన్న బియ్యం పంపిణీ



ప్రారంభించినట్లు తహశీల్దార్ ఎం రమేష్ తెలిపారు. మండల కేంద్రం లో తాళ్లపల్లి భాస్కర్ డీలర్ దుకాణం వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న హుస్నాబాద్ మార్కెట్ కమిటి చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పేదల కడుపు నిండా అన్నం పెట్టే ఏకైక ప్రభుత్వం కాంగ్రేస్ ప్రభుత్వం అని, ఆరు హామీలు ఇచ్చి అమలు చేస్తున్నది కూడా కాంగ్రేస్ ప్రభుత్వమే అని అన్నారు. కుటుంబం లో ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం వలన ఆ కుటుంబానికి నెలంతా సరిపోవడం చాలా సంతోషం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు లచ్చిరెడ్డి, కనుకయ్య, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మరింత మెరుగ్గా స్త్రీ వైద్య సేవలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

మంథనిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మరింత మెరుగ్గా స్త్రీ వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథనిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ బి.సోని స్త్రీ వైద్య నిపుణురాలని కాంట్రాక్టు ప్రాతిపదికన రిక్రూట్ చేసుకున్నారు. ఆసుపత్రిలోని మహిళా రోగులకు ఇక నుంచి మరింత మెరుగ్గా వైద్య సేవలు అందించ బడుతాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు అవసరమైన రోగులు ఈ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## త్రీ టౌన్, మానకొండూరు పోలీసుస్టేషన్లను ఆకస్మిక తనిఖీ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని త్రీ టౌన్ , మానకొండూరు పోలీస్ స్టేషన్లను మంగళవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసి త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మానకొండూరు పోలీసు స్టేషన్ పరిధిలో గల అన్నీ గ్రామాలను సెక్టార్లుగా, సబ్ సెక్టార్లుగా విభజించి వాటికి గ్రామ పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్ విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి మరియు మానకొండూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ నారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకానికి పెట్టడం దౌర్భాగ్య చర్య

**-- జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మకానికి పెట్టడం అత్యంత దౌర్భాగ్య చర్య అని జమ్మికుంట మాజీ జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ అన్నారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర సాధనలో విశ్వవిద్యాయాలు క్రియాశీలక పాత్ర పోషించాయని వారు గుర్తు చేశారు. విశ్వవిద్యాలయ విద్యార్థుల పోరాటాల మూలంగానే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత యువతకు, నిరుద్యోగులకు, ఉద్యోగాలు వస్తాయని ఎంతగానో ఆశించారని ఆయన అన్నారు. కానీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములు, విశ్వవిద్యాలయ భూములను అమ్మి వాటిని సొమ్ము చేసుకుని ప్రజాపాలన చేయడం అత్యంత దౌర్భాగ్యమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈరోజు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మడమే కాకుండా రాబోయే రోజులలో అన్ని జిల్లాల్లోని విశ్వవిద్యాలయాల భూములను, ఇంటర్, డిగ్రీ కళాశాలకు చెందిన ప్రభుత్వ భూములు కూడా అమ్మడానికి



కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వెనకాడదని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి పాలన ప్రజా సమస్యలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపైన దృష్టి సారించాలని యూనివర్సిటీ భూమిలో జోలికి పోతే ఎంత పెద్ద నాయకుడైనా భూస్థాపితం కావాల్సిందే అని ఆయన హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నూతన విద్యా విధానం పాలసీ అనుకుంటూనే విద్యా వ్యవస్థను నాశనం చేయడానికి మరో పక్క ఆలోచిస్తున్నాడని అన్నారు. విశ్వవిద్యాలయాలలో బోధన, బోధనేతర సిబ్బంది నియమించకుండా విశ్వవిద్యాలయాల పైన రాష్ట్ర ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తుందని అన్నారు. విద్యార్థులమైన లాఠీచార్జ్ చేయడం, వారిపై కేసులు నమోదు చేయడం మూలంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెడ్డ పేరు తప్ప ప్రజల్లో మంచి పేరు రాదని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీలో అమలు చేయలేక ప్రజల విశ్వాసం కోల్పోయారని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను యూనివర్సిటీకే కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




## కమలాపూర్ లో రాజీవ్ యువ వికాస దరఖాస్తు కేంద్రం ప్రారంభం

**-- ఎంపీడీవో బాబు**

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాస దరఖాస్తు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బాబు మాట్లాడుతూ... రాజీవ్




యువ వికాసము కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ మొదలైన వారు నేరుగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రారంభించిన రాజీవ్ యువ వికాస దరఖాస్తు కేంద్రంలో సమర్పించుకోవచ్చని తెలిపారు. అదే విధంగా ఎవరైనా మీ సేవలో, ఆన్‌లైన్ సెంటర్ల ద్వారా గాని అప్లై చేసుకున్న వారు, వారి యొక్క ఆన్‌లైన్ దరఖాస్తు ఫారాన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాస సేవా కేంద్రంలో సమర్పించవచ్చనని తెలిపారు. ఈ కార్యక్రమం అభ్యర్థి నైపుణ్యాల ఆధారంగా 50,000 నుండి 4 లక్షల వరకు ఆర్థిక సహాయంతో వివిధ పథకాలను అందిస్తుందని తెలిపారు. సేవా కేంద్రం నుండి మీ సేవ, ఆన్‌లైన్ సెంటర్లతో పాటు మండల ప్రజా పరిషత్ కేంద్రంలో ఏర్పాటు చేయబడినటువంటి రాజీవ్ యువ వికాస దరఖాస్తు కేంద్రంలో కూడా నేరుగా సమర్పించవచ్చునని ఎంపిడిఓ బాబు తెలిపారు.

## హుజురాబాద్ లో బిసి ల దీక్షకు అఖిలపక్షం మద్దతు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

తెలంగాణ అసెంబ్లీలో బిసిలకు 42 శాతం ఆమోదం పొందినట్లుగానే పార్లమెంట్ లో కూడా బిసి బిల్లు ఆమోదిస్తే రాష్ట్రంతో పాటు దేశంలోని బిసి బిడ్డలు బలపడతారని, సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా నిలదొక్కుకుంటారని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిసి ఆజాద్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తున్న నిరాహార దీక్షకు మద్దతుగా రిలే నిరాహార దీక్ష శిబిరం ప్రారంభమైంది. ఈ సందర్భంగా బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చెందిన నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకులు బిసి ఆజాద్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కుల గణన, తెలంగాణ అసెంబ్లీ అమోదించిన బిసి లకి 42 శాతం వాటాని పార్లమెంట్ లో అమోదించి 9వ షెడ్యూల్ లో చేర్చాలని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద బిసి ఆజాద్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ చేస్తున్న దీక్షకు మద్దతు ప్రకటించారు. బిసిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయాలలో 42 శాతం వాటా కొరకు మన తెలంగాణ ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి సిఫారసు చేసిందని, ఆ తీర్మానాన్ని ఆమోదింపచేసి 9 వ షెడ్యూల్ లో చేర్పించి మన, మన పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలని, పార్టీలకు అతీతంగా బిసిలు చేస్తున్న ఉద్యమాన్ని మద్దతు ప్రకటించడం శుభ పరిణామని, బిసిలు ఎన్నో ఏళ్లుగా తమ అవకాశాలు కోల్పోయి రాజకీయ సామాజిక రంగంలో వెనుకబడిపోయారని, నేటి తరం బిసిలలో పెరిగిన చైతన్యం బిసి బిల్లు సాధనకు ఉపయోగపడుతుందని, బిసిలంతా మిగతా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను కలుపుకొని ముందుకు సాగితే రాబోయే కాలం వారిదేనని పలువురు వక్తలు అన్నారు.




## పేదవాడి కడుపు నింపడానికే సన్నబియ్యం పథకం

**-- కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి ప్రణవ్**

**-- పేదవాడి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:


తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పేదవాడి కడుపు నింపడానికే సన్న బియ్యం పంపిణీ పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకోని ప్రతి పేదవాడి కడుపు నింపడానికై ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించగా మంగళవారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ నియోజకవర్గంలోని హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, జమ్మికుంట మండలాలలో సుడిగాలి పర్యటన చేసి ప్రారంభించారు. అనంతరం లబ్దిదారులకు సన్న బియ్యాన్ని అందజేసి మాట్లాడుతూ.... రాష్ట్ర వ్యాప్తంగా 17,263 రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని పేదలైన రేషన్ కార్డు లబ్దిదారులకు అందజేస్తామని, ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఉగాది రోజున నల్గొండ జిల్లా హుజూర్‌నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు సన్న వడ్లు పండించిన రైతులకు 500 బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని, రాష్ట్రంలోని రైతులకు, వ్యవసాయానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు. పదేళ్లుగా ఎదురుచూస్తున్న అర్హులైన వారికి త్వరలోనే రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ లోని రామాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీ



సీతారాముల కళ్యాణ మహోత్సవానికి రావాల్సిందిగా ప్రణవ్ బాబు ని ఆలయ అర్చకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసాని రమేష్ గౌడ్, గుండపు చరణ్ పటేల్, డాక్టర్ మోటం కుమారస్వామి, పోడేటి బిక్షపతి, మాట్లా రమేష్, తడుక శ్రీకాంత్, పుల్లూరి శ్రీనివాసరావు, బొల్లం రాజిరెడ్డి, చెరుపల్లి రామచంద్రం, కెత్తే రవి, మాట్ల రవి, దూడ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనగాని శివకృష్ణ, ఆకినపల్లి బిక్షపతి, నిగ్గుల లింగయ్య, అనిల్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పంపిణీ సన్న బియ్యం ప్రారంభం

వీణవంక, ప్రభాత వార్త:

రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజలకు సన్న బియ్యం అందిస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు మంగళవారం మండలంలోని 26 గ్రామాల పరిధిలోని రేషన్ దుకాణాల్లో ఆయా గ్రామాల కాంగ్రెస్ నేతలు, రేషన్ డీలర్లు సన్న బియ్యం ను లబ్ధిదారులకు అందజేశారు. కాగా వీణవంక మండల కేంద్రములో మార్కెట్ డైరెక్టర్ మాదాసు సునీల్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య, రేషన్ డీలర్ రామిడి శ్రీనివాస్, అదే విధంగా ఎలబాక లో మార్కెట్ డైరెక్టర్ సతీష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తోకల సంపత్ రెడ్డి, వల్భాపూర్ లో శ్రీపతి రెడ్డి, ఘన్ముకులలో ఎండి. రషీద్ లు రేషన్ డీలర్ల తో కలిసి బియ్యం పంపిణీ చేశారు.



# లక్ష్య సాధనకు సమష్టి కృషి అవసరం

**సింగరేణి ఆర్జీ 2 జీఎం బి.వెంకటయ్య**

**ఓసిపి 3 ఉద్యోగులను అభినందించిన జీఎం**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:




లక్ష్య సాధనకు సమష్టి కృషి అవసరమని సింగరేణి ఆర్జీ 2 జీఎం బి.వెంకటయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3 కృషి భవన్‌లో 202425 ఆర్థిక సంవత్సరం ముగిసి కొత్త ఆర్థిక సంవత్సరంలో సాధించవలసిన లక్ష్యాలు, గడచిన ఆర్థిక సంవత్సరం సాధించిన విజయాలు, ఇందుకు కృషి చేసిన ఉద్యోగులను, అధికారులను అభినందనలు, కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా జీఎం బి.వెంకటయ్య హాజరై మాట్లాడారు. ముందుగా 202425 ఆర్థిక సంవత్సరంలో ఓసిపి 3 నుంచి 99 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడంలో కృషి చేసిన ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. ఏప్రిల్ 30, 2025న అత్యధిక ట్రిప్పులు సాధించిన డంపర్ ఆపరేటర్లను, షవల్ ఆపరేటర్లను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే రికార్డ్ స్థాయిలో 1,21,365 క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్, 51,111 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడం ఉద్యోగులను, అధికారులను అభినందించారు. అలాగే ఇటీవల అస్వస్థతకు గురైన సంక్షేమాధికారికి సిపిఆర్ చేసి కాపాడిన ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ముందుగా ఉద్యోగులకు ఉగాది, రంజాన్, శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపి, ఉత్పత్తి లక్ష్యాలు సాధించడంలో అన్ని సెక్షన్స్ ఉద్యోగుల కృషి ఎంతో ఉందని వారిని పేరు పేరున అభినందిస్తున్నానని, రాబోయే 202526 వార్షిక సంవత్సరం లక్ష్యాలు సాధించడానికి ఉద్యోగులు కలిసి కట్టుగా ఓసిపి 3కి కేటాయించిన లక్ష్యాల సాధనకు కృషి చేయాలని అన్నారు. భారీ యంత్రాల వద్ద పని చేసేటప్పుడు సూచించిన రక్షణ విధానాలను అవలంభిస్తూ, రక్షణతో పని చేయాలని, సీనియర్ ఉద్యోగులు ఉన్న ఓసిపి 3లో క్రమశిక్షణ కలిగిన ఉద్యోగులుగా మెలగవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని వారు అన్నారు. అనంతరం ఉద్యోగులతో కలిసి రక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఎజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, అఫిషియేటింగ్ ప్రాజెక్ట్ అధికారి, ఎస్ఓటూ జీఎం ఎం.రాముడు, అధికారుల సంఘం ప్రతినిధి నర్సింహులు, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, డిజీఎం (పర్సనల్), అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఐఇడి డిజీఎం మురళీకృష్ణ, డిజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, బేస్ వర్క్ షాప్ ఇన్‌చార్జ్ విజయ్ కుమార్, ఓసిపి 3 మెనేజర్ భారత్ కుమార్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం వేణుగోపాల్, యూనియన్ నాయకులు శంకర్ నాయక్, సత్యనారాయణ రెడ్డి తదితరులున్నారు.

---

# పెరిగిన ఆస్తి పన్ను వసూళ్లు

**-పనితీరు కనబరిచిన సిబ్బంది**
**-కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ దిశా నిర్దేశం అభినందనీయం**

.గోదావరిఖని ,ప్రభాతవార్త:

గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం ఆస్తిపన్ను వసూళ్ళలో రామగుండం నగర పాలక సంస్థ మెరుగైన పని తీరు కనబరిచింది. గత ఏడాది మార్చి 31 నాటికి 55.58 శాతం వసూలు కాగా ఈ ఏడాది 72.50 శాతం వరకు వసూలు కావడం గమనార్హం. గత ఐదు సంవత్సరాల స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి సగటు 12.09 శాతానికి మించి ఆస్తి పన్ను వసూళ్ల వృద్ధి రేటు సాధించిన మునిసిపాలిటీలకు మంజూరయ్యే 15వ ఆర్థిక సంఘం పెర్ఫార్మెన్స్ గ్రాంట్ పొందడానికి రామగుండం నగర పాలక సంస్థ అర్హత సంపాదించింది.పన్ను వసూళ్లలో రామగుండం నగర పాలక సంస్థ ఈ ఘనత సాధించ్నడ వెనుక స్పెషల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, కమీషనర్(ఎఫ్ ఎ సి ) గా భాద్యతలు నిర్వర్తిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ ఘననీయమైన కృషి ఉంది. నగర పాలక సంస్థ నిర్వహణలో ప్రధాన పాత్ర పోషించే ఆస్తిపన్ను వసూళ్ల అంతంత మాత్రంగా ఉన్న నేపథ్యంలో ఫిబ్రవరి లో స్పెషల్ డ్రైవ్ ప్రారంభించారు. ఏళ్ల తరబడి పేరుకుపోయిన మొండి బకాయలను ముందుగా గుర్తించారు. బకాయదారులకు నోటీసులు జారీ చేయడం ,ఫోన్ ద్వారా సంక్షి ప్త సందేశాలు తరచుగా పంపించడం తో స్పందన మొదలైంది. ప్రభుత్వం నుండి గ్రూప్ 4 నియామకాలు పూర్తయి కొంతమంది వార్డు అధికారులుగా కొత్తగా విధుల్లో చేరడం, రెవెన్యూ శాఖ నుండి వచ్చిన సిబ్బంది అందుబాటులో ఉండడంతో కమీషనర్ గా వ్యవహరిస్తున్న అదనపు కలెక్టర్ రెండు నెలల క్రితం విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకున్నారు. అంతకుముందు నగరంలోని అస్సెస్మెంట్ లన్నీ 22 రెవెన్యూ బ్లాకులలో భాగమై ఉండేవి. ఒక్కొక్క బ్లాకుకు ఒక బిల్ కలెక్టర్ వసూలు చేస్తుండే వాడు. అదనపు కలెక్టర్ ఆదేశాలతో అస్సెస్మెంట్ లన్నీ ఎలక్షన్ డివిజన్ ల ప్రాతిపదికన అంటే 50 డివిజన్లకు విభజించారు.అందుబాటులో ఉన్న సిబ్బందికి తోడు కొత్తగా నియామక మైన వారికి విధులను కేటాయిస్తూ ఒక్కొక డివిజన్ కు ఒక్కొక్కరు చొప్పున 50 మందిని వార్డు అధికారులుగా నియమించారు. వారికి సహాయకులుగా కార్యాలయంలో అదనంగా ఉన్న సిబ్బందిని నియమించారు. ఉదయం 8 గంటల నుండే పన్ను వసూళ్ల పురోగతిని ఆన్ లైన్ మాధ్యమం ద్వారా ఎప్పటికప్పుడు సమీక్షి స్తూ కమీషనర్ సూచనలు చేస్తుండడం, వారాంతపు సమీక్షా సమావేశాలు తరచుగా నిర్వహించడం మూలంగా సత్ఫాలితాలు వచ్చాయి. పారిశుధ్య వాహనాల ద్వారా వాడ వాడలా మైకులతో ప్రచారం చేయడం, ఫ్లెక్సీలు ముద్రించి ముఖ్య కూడళ్లలో ప్రదర్శించడం ఉపకరించింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా 90 శాతం వడ్డీ మినహాయింపు ప్రకటిస్తూ ఆఖరి వారంలో ఉత్తర్వులు జారీ చేయడం మరింత కలిసి వచ్చింది.ఎక్కువ మంది ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఉగాది, రంజాన్ పండుగల సెలవు దినాల్లోనూ పన్ను వసూలు సిబ్బంది పని చేసేలా కమీషనర్ చర్యలు తీసుకున్నారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్ లల్లో అభివృద్ధి పనులు జోరుగా సాగుతుండటం, అన్ని మునిసిపల్ సేవలు మెరుగ్గా అ్నదించడానికి చేపట్టిన చర్యలు ప్రజలు పన్నులు చెల్లించడానికి దోహదపడ్డాయి. తద్వారా ఈ దఫా పన్ను వసూళ్ల స్పెషల్ డ్రైవ్ విజయవంతమైంది.

---

## ఎలిగేడు పోలీస్ స్టేషన్ సందర్శించిన డీసీపీ

ప్రభాతవార్త ఎలిగేడు:



ఎలిగేడు నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని మంగళవారం పెద్దపెల్లి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కరుణాకర్ సందర్శించారు నూతన పోలీస్ స్టేషన్ భవనంలో స్ట్రాంగ్ రూము రికార్డు రూము గార్డు రూమును పరిశీలించారు పోలీస్ స్టేషన్ లో మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలి అన్నారు డిసిపి వెంట పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ లతో సిబ్బంది ఉన్నారు

## 17, 18 డివిజన్‌లలో సందర్శించిన మనాలీ ఠాకూర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

రామగుండం కార్పొరేషన్ 17, 18వ డివిజన్‌లలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలీ ఠాకూర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్లలో మహిళలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్‌లో ఎలాంటి సమస్యలున్న పరిష్కరించేందుకు రామగుండం ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు. ఆయా డివిజన్ల మహిళల తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజిరెడ్డి, గుండేటి రాజేష్, జక్కుల దామోదర్, దేవనపల్లి చక్రపాణి, మార్క రాజు, బండారి సునీత, అఫ్సర్, కిషన్ నాయక్, రాజేశం తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త



## 2024-25లో ఆర్ఎఫ్‌సిఎల్ నుంచి 11.95 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి

గోదావరిఖని, ప్రభాతవార్త:



2024-25 ఆర్థిక సంవత్సరంలో రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) నుంచి 11,94,921.71 మెట్రిక్ టన్నుల వేప పూతతో కూడిన యూరియా ఉత్పత్తి జరిగిందని ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఉదయ్ రాజహంస ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో తెలంగాణకు 4,68,954.76 మెట్రిక్ టన్నులు, ఆంధ్రప్రదేశ్‌కు 1,78,363.39 మెట్రిక్ టన్నులు, కర్ణాటకకు 1,91,288.07 మెట్రిక్ టన్నులు, మహారాష్ట్రకు 82,986.39 మెట్రిక్ టన్నులు, ఛత్తీస్‌గఢ్‌కు 60,640.38 మెట్రిక్ టన్నులు, తమిళనాడుకు 1,01,520.99 మెట్రిక్ టన్నులు, మధ్యప్రదేశ్‌కు 1,11,167.19 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసినట్లు వివరించారు. దేశంలో వ్యవసాయోత్పత్తిని పెంచడం కోసం రైతులకు సరసమైన ధరలకు తగినంత యూరియాను సకాలంలో అందించడానికి మేక్ ఇన్ ఇండియా చొరవతో భారత ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఆర్ఎఫ్‌సిఎల్ అని, ఇది పౌరులందరికీ ఆహార భద్రత కల్పించే దిశగా భారతదేశాన్ని తీసుకెళ్లడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఆర్ఎఫ్‌సిఎల్ తన వాణిజ్య ఉత్పత్తిని మార్చి 22, 2021న ప్రారంభించిందని, నవంబర్ 12, 2022న భారత ప్రధాని ద్వారా దేశానికి అంకితం చేయబడిరదని తెలిపారు. ఎరువుల ఉత్పత్తిలో, తెలంగాణ, పొరుగు రాష్ట్రాలకు సమయానుకూలంగా తగినంత యూరియాను అందించడంలో ఆర్ఎఫ్‌సిఎల్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. భవిష్యత్తులో కర్మాగారం ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. ఆర్ఎఫ్‌సిఎల్ కర్మాగారం 202425 ఆర్థిక సంవత్సరంలో సుమారుగా 510 కోట్ల ఆదాయాన్ని సంపాదించుకుందని తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యాన్ని ఉపయోగించి 1194921.17 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించటంలో కీలకపాత్ర పోషించిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు. అలాగే సంస్థకు మద్దతుగా ఉన్న రాష్ట్ర, జిల్లా యంత్రాంగానికి, కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సిఎంఓగా పదోన్నతి పొందిన డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త:





సింగరేణి రామగుండం ఏరియా ఆసుపత్రిలో డివైసిఎంఓగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్‌కు కొత్తగూడెం కార్పొరేట్ సిఎంఓగా పదోన్నతి లభించడం పట్ల పలువురు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ, మాజీ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ సింగరేణి ఆసుపత్రిలో డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్‌ను కలిసి సిఎంఓగా పదోన్నతి పొందిన సందర్భంగా పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, నాయకులు మహాంకాళి అంజయ్యలు డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్‌ను కలిసి సిఎంఓగా పదోన్నతి పొందిన సందర్భంగా శాలువా కప్పి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

## కొండగట్టు అంజన్న ఆలయంలో పోటెత్తిన దీక్ష పరులు

మల్యాల, ప్రభాత వార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం మంగళవారం భక్తుల రద్దీతో పోటెత్తింది, ఈనెల 11 నుండి 13 వరకు ఆలయంలో చిన్న జయంతి ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో అనేకమంది కొండగట్టుకు తరలివచ్చి దీక్షలు స్వీకరణ తోపాటు శ్రీ స్వామివారి దర్శించుకున్నారు, దీంతో ఆలయంలో సాధారణ భక్తులతో పాటు దీక్ష స్వాము ల రద్దీతో ఆలయ మాడవీధులు కాషాయ వర్ణంగా మారింది, అంతేకాకుండా శ్రీ స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులతో క్యూ లైన్లు నిండిపోగా, ఆలయ బయట నుండి భక్తులు దర్శనానికి గంటల తరబడి నిలబడ్డారు, కాగాఆలయ అధికారుల తో పాటు అవుట్ పోస్టు ఏఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు,

## కొత్త రేషన్ కార్డులపై ప్రధాని ఫోటోను ముద్రించాలి

మల్యాల, ప్రభాత వార్త



తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా చేపట్టిన రేషన్ కార్డుల మంజూరు కార్యక్రమంలో భాగంగా జారీ చేసే కార్డులపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫోటో ముద్రించాలని మల్యాల మండలం బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం కోరారు , భారత ఆహార భద్రత చట్టం ప్రకారం నిరుపేదలకు పదివేల కోట్లు సబ్సిడీ ఇచ్చి ఉచితంగా కేంద్రం బియ్యం పంపిణి చేస్తే అది రాష్ట్ర ప్రభుత్వం యొక్క గొప్ప అని చెప్పుకోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు, తెలంగాణాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయాల తో పాటు నిత్యావసర సరుకులు పంపిణి చేసే ప్రతి షాప్ వద్ద ముఖ్యమంత్రి ఫోటోతో పాటు ప్రధానమంత్రి ఫోటో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు,

## విద్యుత్ షాక్ తో యువ రైతు మృతి

గంగాధర.. ప్రభాత వార్త



గంగాధర మండలం కురిక్యాల గ్రామానికి చెందిన ఒగ్గరి ప్రశాంత్ వయసు 38 సం.రాలు అనే కౌలు రైతు మంగళవారం రోజున ఉదయం 6 గంటలకు పంట పొలానికి కని వెళ్లి కరెంటు మోటార్ ఆన్ చేసే సమయంలో విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడు. ఇతనికి ఇద్దరు కూతుళ్లు. ఒక కుమారుడు. అతని భార్య ఒగ్గరి ఉమా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బి.వంశీకృష్ణ తెలిపారు.

## 84!! పన్నుల వసూలు

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో 2024 25 సంవత్సరంలో 84!! పన్నులను వసూలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ నాగరాజు తెలిపారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తమ సిబ్బంది పన్నులు వసూలు చేసి రికార్డు సృష్టించారని తెలిపారు సకాలంలోచెల్లించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు మున్సిపల్ ప్రత్యేక అధికారి అదనపు జిల్లా కలెక్టర్ ప్రపోల్ దేశాయ్ మున్సిపల్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు



## రెండు రోజులు ఫోటో స్టూడియోలు బంద్

చొప్పదండి ప్రభాతవార్త,

ప్రింటింగ్, ఇంకు, పివిసి ధరలు పెరిగినందుకు నిరసనగా ఫోటో స్టూడియో ధరల పెరుగుదలకై చొప్పదండి మండలంలో బుధ వారం గురు వారం రెండు రోజులపాటు ఫోటో స్టూడియోలు బంద్ ఉంటాయని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడిగె అజయ్ కుమార్ తెలిపారు. స్టూడియోలలో పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఫోటో ఫ్రేమ్స్ ధరలు పెంచడానికి రెండు రోజులపాటు బందు నిర్వహిస్తున్నామని కస్టమర్లు, ప్రజలు బందుకు సహకరించాలని ఆయన కోరారు .ఆయన వెంట ఉపాధ్యక్షుడు నాంపల్లి నరేష్, కోశాధికారి సామల కిషోర్, ప్రధాన కార్యదర్శి తెలుకుంట్ల వేణు, ప్రచార కార్యదర్శి పెద్దెల్లి శ్యామ్, సభ్యులు సిరిపురం శ్రీనివాస్, తాటిపల్లి శివ, పెద్ది శ్రీనివాస్, నెల్లి శేఖర్, వడ్లూరి శశి ,సుధాకర్ మహేష్ మామిడాల చింటూ తదితరులు ఉన్నారు.

## ఘనంగా లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త



మండల పరిధిలోని గుమ్మాపూర్ గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో లక్ష్మి ృ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు వేద పండితులు శ్రీ జగన్నాథం విష్ణువర్ధనాచార్యుల ఆధ్వర్యంలో ఈ కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించగా అశేష భక్తులు అశేష భక్తులు పాల్గొని వారి కృపకు పాత్రులు అయినారు ఈ కార్యక్రమంలో అర్చకులు బైరి కృష్ణమూర్తి బైరి శ్రీకర్ కురుమాచలం శ్రీనివాస్ కురుమాచలం రత్నాకర్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు .

## సన్న బియ్యం పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంతోపాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పాలసరఫరాల దుకాణాలలో సన్నబియాన్ని పంపిణీ చేశారు ఈ మేరకు అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రజలకు సన్న బియ్యాన్ని పంపించేశారు ఈ కార్యక్రమాలలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గుర్రం నీరజ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగాగౌడ్ మొత్తం తిరుపతి గౌడ్ గుర్రం రాజేందర్రెడ్డి పురం రాజేశం మునిగాల సుధాకర్ గౌడ్, ముద్దసాని రంగన్న మునిగాల చందు గౌడ్ కనమల్ల రాజశేఖర్ తోడేటి విద్యాసాగర్ కట్టెకోల్ల లక్ష ్మణ్ మునగాల రాజేందర్ తోడేటి డేవిడ్ మావురం రాములు గుర్రం రమేష్ గౌడ్ కడారి శంకర్ దూస కైలాసం డీలర్ జక్కుల శ్రీధర్ రావుపలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## తెలంగాణ స్టేట్ బీడీ కార్మిక సంఘ్ రాష్ట్ర కార్యదర్శిగా రేణికుంట

శంకర్గంగాధర ప్రభాతవార్త



గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన బీడీ కార్మిక నాయకుడు గతంలో బీడీ కార్మిక సంఘం మండల నాయకుడిగా జిల్లా కార్యదర్శిగా పనిచేసిన రేణికుంట శంకర్ ను సంఘం గుర్తించి రాష్ట్ర స్థాయి బాధ్యత ఇవ్వడం సంతోషమని పలువురు బీడీ కార్మికులు అభినందనలు తెలిపారు. నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర బీడీ కార్మిక సంఘం కార్యదర్శిగా బాధ్యత ఇచ్చినందుకు గాను జాతీయ రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ బీడీ కార్మిక సంఘానికి బీడీ కార్మికులకు ఎల్లవేళలా సేవ చేస్తానని రేణికుంట శంకర్ తెలియజేశారు.

## కొట్టే అశోక్ ను పరామర్శించిన మాజీ మంత్రి సుద్దాల దేవయ్య

చ్యొప్పదండి ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చొప్పదండి పట్టణ మాజీ కౌన్సిలర్ కొట్టా అశోక్ తండ్రి కొట్టే మల్లయ్య గత కొద్ది రోజుల కిందట మృతి చెందడంతో మాజీ మంత్రి చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుద్దాల దేవయ్య ఆయనను ఫోన్లో పరామర్శించారు కొట్టి మల్లయ్య మృతి పట్ల సానుభూతి సంతాపం తెలిపారు కుటుంబ సభ్యులు ధైర్యంతో ఉండాలని సూచించారు .

## పదవి విరమణ పొందిన ఏఎస్ఐ రమణారెడ్డి

గంగాధర.. ప్రభాతవార



గంగాధర పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన ఏ ఎస్ ఐ దాసరి రమణారెడ్డి.పదవి విరమణ సందర్భంగా రమణారెడ్డి ని చొప్పదండి సి ఐ ప్రకాష్ గౌడ్.గంగాధర ఎస్ ఐ. బి వంశీ కృష్ణ. ఏఎస్ఐ కృష్ణయ్య.హెచ్ సి లు శ్రీనివాస్. భగవాన్ రెడ్డి.చంద్రమోళి. మరియు తోటి పోలీస్ సిబ్బంది ఘనంగా సన్మానించడం జరిగింది

## ఆలయ ప్రాంగణంలో అన్నవితరణ

చండూరు రూరల్,1ఏప్రిల్,ప్రభాతవార్త:

మండలంలోగల బంగారిగడ్డ గ్రామంలో మేకల విజయభాస్కం, మేకల నిఖిల్,మేకల ప్రవీణ్లు తమ సొంత ఖర్చులతో శ్రీరేణుకా ఎల్లమ్మ దేవాలయం నిర్మాణం చేశారు.ఈ సందర్భంగా మంగళవారం వారు ఆలయ ప్రాంగణంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి దేవస్థానం డైరెక్టర్ బోయపల్లి రాములు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం మార్గదర్శకాలు విడుదల

**- కుటుంబంలో ఒక్కరికే అవకాశం - ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ- ఏప్రిల్ 5 వరకు దరఖాస్తులకు గడువు**

కొనరావుపేట, ప్రభాతవార్త.

రాజీవ్ యువ వికాసం పథకం కింద జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, ఈబిసి జనాభా ప్రాతిపదికన యూనిట్లు ఖరారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాలకు కేటాయించిన లక్ష్యాలను కలెక్టర్లు సంబంధిత మండలాల్లోని సంక్షేమ వర్గాల జనాభా మేరకు యూనిట్లు మంజూరు చేయనున్నారు. రూ.50వేల విలువైన యూనిట్‌కు వంద శాతం రాయితీ ఇవ్వనుంది. జిల్లా మంత్రి అనుమతితో కలెక్టర్ అర్హుల తుది ఎంపికలు పూరి చేయాలని ప్రభుత్వం పేర్కొంది. ఈ పథకం మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. సంక్షేమ కార్పొరేషన్లు ఆమోదించిన కార్యాచరణ ప్రణాళిక ప్రకారం లక్ష్యాలను జిల్లా కలెక్టర్లకు పంపిస్తామని ప్రభుత్వం తెలిపింది. అర్హులైన యువత తెలంగాణ ఓబిఎంఎంఎస్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. మండల స్థాయిలో ఎంపిడిఓ, జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీల ద్వారా అర్హుల ఎంపిక జరుగుతుంది. ఈబిసి వర్గాలకు యువ వికాసం ఆన్‌లైన్ దరఖాస్తును సంక్షేమ శాఖలు అందుబాటులోకి తీసుకు వచ్చాయి.

**మార్గదర్శకాలు...**

రానున్న ఐదేళ్ల వ్యవధిలో కుటుంబం నుంచి ఒక్కరికే స్వయం ఉపాధి పథకం మంజూరు చేస్తారు. మొత్తం యూనిట్లలో 25శాతం మహిళలకు కేటాయిస్తారు. ఒంటరి, వితంతు, మహిళలకు ప్రాధాన్యం. దివ్యాంగులకు 5శాతం రిజర్వేషన్లు. తెలంగాణ ఉద్యమం, ఎస్సీ వర్గీకరణ పోరాటంలో పాల్గొన్న కుటుంబాల వారికి, స్వయం ఉపాధిలో నైపుణ్యాలు ఉన్న వారికి ప్రాధాన్యం. ఓబిఎంఎంఎస్‌లో పూర్తి చేసిన దరఖాస్తును ఆర్జీ దారు డౌన్‌లోడ్ చేసుకొని సంబంధిత పత్రాలను జతచేసి ఎంపిడిఓ, మన్సిపల్ కమిషనర్లు, జోనల్ కమిషనర్ల కార్యాలయాల్లో అందజేయాలి. అసహాయ వర్గాలకు రూ.లక్షల వరకు వంద శాతం రాయితీతో యూనిట్లు మంజూరవుతాయి. సూక్ష్మ నీటి పారుదల ప్రాజెక్టులకు నూరు శాతం రాయితీ వర్తిస్తుంది. ఒకే గ్రామంలో ఒకే విధమైన ఉపాధి పథకాన్ని ఇద్దరికీ మంజూరు చేయరు. ఎంపికైన వారికి వారం నుంచి 15 రోజుల వరకు ఒరియంటేషన్ తరగతులు నిర్వహిస్తారు. అనంతరం యూనిట్లు మంజూరు చేసి అవసరమైన సహాయం చేస్తారు. యూనిట్ గ్రౌండ్ చేసిన తర్వాత ఆరు నెలల నుంచి ఏడాది వరకు నిపుణులతో సాంకేతిక శిక్షణ, సహాయాన్ని అందిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీఏప్రిల్ 5. అనంతరం 6 నుంచి 20 వరకు మండల స్థాయి కమిటీలు అర్హుల ఎంపికలు పూర్తి చేసి జిల్లా స్థాయి కమిటీలకు జాబితాను అందజేస్తాయి. జిల్లా స్థాయి కమిటీ ఈ జాబితాలను పరిశీలించి మే 21 నుంచి 31 వరకు మంజూరు చేస్తుంది. జూన్ 2 నుంచి 9 వరకు రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ అవుతాయి.

**అర్హతలు...**

వ్యవసాయేతర పథకాలకు జులై 1, 2025 నాటికి 21-55 ఏళ్ల మధ్య వయస్సు, వ్యవసాయ, వ్యవసాయాధారిత పథకాలకు 21-60ఏళ్ల మధ్య వయసు ఉండాలి. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షికాదాయం రూ.1.5లక్షలు, పట్టణాల్లోరూ.2లక్షలు ఉండాలి. దరఖాస్తుతోపాటు రేషన్ కార్డు వివరాలు నమోదు చేయాలి. రేషన్ కార్డు లేకుంట మీ సేవా కేంద్రం ద్వారా జారీ చేసిన ఆదాయ ధ్రువీకరణ పత్రం సమర్పించాలి

అవసరమైన ఆధార్, రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, పట్టాదారు పాసు పుస్తకం, సదరం సర్టిఫికేట్, పాస్ పోర్టు సైజ్ ఫొటో, సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు, ఆధాయ ధ్రువీకరణ తప్పనిసరి.

## వేములవాడ వార్త



## బిజెపి నాయకుల అరెస్టు

చందుర్తి ఏప్రిల్ 1 ప్రభాతవార్త:



హైదరాబాద్ లో సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని ఆందోళనకు బిజెపి సిద్ధం కాగ ముందస్తుగా బిజెపి నాయకులను చందుర్తి పోలీసులు మంగళవారం ముందస్తుగా అరెస్టు చేశారు, బిజెపి మండల అధ్యక్షులు మొకేలే విజయేందర్ ఆధ్వర్యంలో నాయకులను, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు, ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాటా ్లడుతూ ఇప్పటికైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు హనుమయ్య చారి, తిరుపతి, రాజశేఖర్ ఉన్నారు.

## హెచ్‌సియు భూముల అమ్మకాలను నిలిపివేయాలి

**- బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ**

వేములవాడ, ప్రభాతవార్త.



హెచ్‌సియు భూముల అమ్మకాలను వెంటనే నిలిపివేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి వేలం ప్రక్రియ ద్వారా గ్రీన్ స్పేస్ దెబ్బతింటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి భూముల అమ్మకాలను చేపట్టడం పాలన చేతగాని తనంగా ఉందని అన్నారు. పచ్చని చెట్లు, వైవిధ్యమైన జీవజాతులతో నగరానికి ఊపిరులూదే ఆక్సిజన్ వనరుగా ఉందని, అలాంటి చోటును కాంక్రీట్ నిర్మాణాలతో నింపేస్తే పర్యావరణానికి, హైదరాబాద్‌కు బారీ ముప్పు చేకూరే అవకాశం ఉందని అన్నారు. మనం బతకడానికి, మన సోకులకు ప్రభుత్వ భూములను అమ్మవద్దని కోరారు. అదే జరిగితే భవిష్యత్‌లో ప్రజల అవసరం కోసం విద్యాలయాలు, ఆస్పత్రుల వంటివి నిర్మించాలంటే కష్టమవుతుందని అన్నారు. చివరకు శ్మశానాలకు కూడా భూమి లేని పరిస్థితి ఉంటుందని అన్నారు. మోడీ సారథ్యంలో వికసిత్ భారత్‌గా ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, నాయకులు సంటి మహేష్, కృష్ణ స్వామి తదితరులున్నారు.

## అనాథలైన చిన్నారులకు ఆర్థిక చేయూతనిచ్చిన తిరుమల్ ప్రమోద్ మిత్ర బృందం

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని మారేడుపల్లి గ్రామం నిరు పేద కుటుంబానికి చెందిన బిట్కూ తిరుపతి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందడం తో, పాప వర్షిణి, బాబు అశ్విత్ ఇద్దరు చిన్న పిల్లలు తండ్రిని కోల్పోయిన అనాథలయ్యారు, రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబం ఈ పరిస్థితిలో అదే గ్రామానికి చెందిన మందపల్లి శ్రీనివాస్ ద్వారా విషయం తెలుసుకున్న బీజేవైఎం జిల్లా సీనియర్ నాయకులు తిరుమల ప్రమోద్ తన మిత్రుల సహాయం తో కలిసి 13000 రూపాయలు వాళ్ళకి అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులో పిల్లలకు ఇలాంటి సంఘటన జరగడం దురదృష్ట కరమని, పిల్లలు ఆత్మ స్థైర్యాన్ని కోల్పోకుండా ఉన్నత స్థాయి కి ఎదగాలని, భవిష్యత్తు లో పిల్లల చదువుల కోసం అవసరమైన పాఠ్యపుస్తకాలు తనకు సాధ్యమైనంత వరకు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు, ఈ కార్యక్రమం లో మందపల్లి శ్రీనివాస్, బచ్చుల నరేష్ పిల్లల తరుపున బంధువులు తదితరులు పాల్గొన్నారు,

## బద్ధి పోచమ్మకు బోనమెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ధి పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ధి పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కళ్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. బద్ధి పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్‌లను ఈవో పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో బద్ధి పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

## సింగరేణి ఆర్జీ 2లో 99 శాతం బొగ్గు ఉత్పత్తి

ఏరియా జిఎం బి.వెంకటయ్య

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

202425 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో నిర్దేశించిన బొగ్గు ఉత్పతి లక్ష్యాలలో 98,70,000 టన్నులకు గాను 97,77,937 టన్నులు 99శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జిఎం బి.వెంకటయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వార్షిక బొగ్గు ఉత్పి, ఉత్పాకదత, ఓబి వెలికి తీత, రవాణా వివరాలను వెల్లడిరచారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఓబీ వెలికితీతలో 6,03,48,000 క్యుబిక్ మీటర్ల గాను 4,55,70,002 క్యూబిక్ మీటర్లతో 76శాతం ఓవర్ బర్డన్ వెలికి తీయడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో ఓసిపి3 సిహెచ్‌పి నుండి 86,73,922 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే 2025 26 ఆర్థిక సంవత్సరంలో వంద శాతం ఉత్పత్తి సాధించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వారు తెలిపారు. అలాగే ఏరియాలో ఉద్యోగుల, పరిసర గ్రామాలకు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజనీర్ నరసింహారావ్, అఫిషియేటింగ్ ప్రాజెక్ట్ అధికారి, ఎస్ఓటు జిఎం ఎం.రాముడు, డిజిఎం (పర్సనల్) , అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఎజిఎం వర్క్ షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఈ మురళీకృష్ణ, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ తదితరులున్నారు.

## బిసి పోరు గర్జన సభలో పాల్గొనేందుకు ఢిల్లీకి వెళ్లిన ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త.



దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్లను 42శాతం పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశ పెట్టిన రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ నిర్వహించే బిసిల పోరు గర్జనలో పాల్గొనేందుకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఢిల్లీకి వెళ్లారు. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ బిసి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఆయన ఢిల్లీకి తరలారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



అభివృద్ధి పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ 4వ వార్డ్ లో 57 లక్షల 50 వేలతో జగిత్యాల పట్టణంలో అన్ని వార్డులలో నూతనంగా ఏర్పాటు చేయనున్న కరెంటు స్తంభాల ఏర్పాటుకు జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు చట్ట ప్రకారం నిర్మాణాలు చేపట్టాలి అన్నారులేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.పట్టణ అభివృద్ధికి ప్రజలు కూడా సహకారం అందించాలని కోరారు. నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణాలు చేపడితే చట్టపకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్, గోలి శ్రీనివాస్,క్యాదసు నాగయ్య, క్యాదసు నవీన్,ఈశ్వర్, ఏ డి ఈ జవహర్ నాయక్,కలేం, ఏ ఈ లు సతీష్,సంతోష్,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలోని రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, 50 డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలీ ఠాకూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకురాలు మనాలీ ఠాకూర్, రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ మాట్లాడుతూ జై భీమ్, జై బాపు, జై సమ్మిదాన్ అనే నినాదంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరూ మమేకమై ప్రజల్లోకి వెళ్తూ రామగుండంలో జరిగిన అభివృద్ధిని వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేచపల్లి అంజన్నను దర్శించుకున్న మాజీ శాసన మండలి సభ్యులు జీవన్ రెడ్డి

సారంగాపూర్ ప్రభాత వార్త :



సారంగపూర్ మండలం లోని రేచపల్లి గ్రామంలో మంగళవారం గ్రామపంచాయతీ సమీపం లోని హనుమాన్ ఆలయం లో అంజన్న స్వామి నీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరవాత గ్రామం లో పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు ఆయన తో పాటు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంౢ్ర రాంచంద్ర రెడ్డి , తిరుపతి రెడ్డి , ఆకుల రాజిరెడ్డి , ఎండీ ఇబ్రహీం నర్సింహారెడ్డి, మల్లేష్,ఎరుకొండ రాజన్న అసాధి రాజన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హరీష్ ,సతీష్,బేర మహేష్,బాస మల్లన్న, తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాశిగుట్ట తండాలో పాడి గేదె మృతి

ప్రభాత వార్త వీర్నపల్లి:



మండలంలోని భూక్యా తండా గ్రామం రాశిగుట్ట తండాలో బాధవత్ గంగారం కు చెందిన సుడితో ఉన్న గేదె సుమారు 80 వేల రూపాయల విలువగలది మంగళవారం రోజు ఎండిన పంటపోలంలో విద్యుత్ పోల్ కు కట్టిన శుడితో ఉన్న గేదె మృతి చెందింది ప్రభుత్వం, విద్యుత్ అధికారులు తనను ఆదుకోని నష్టపరిహారం అందించాలని బాధితుడు గంగారం వేడుకుంటున్నాడు

## హనుమాన్ విజయయాత్ర కరపత్రాల ఆవిష్కరణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ఏప్రిల్ 7న విశ్వాహిందూ పరిషత్ భజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వీరాహనుమాన్ విజయ యాత్రకి మాలదారులకి మరియు భక్తులకి ఆహ్వాన కార్యక్రమంలో భాగంగా మంగళ వారం కొత్తవాడ హనుమాన్ దేవాలయం మరియు తహశీల్ చౌరస్తా వద్ద వీర హనుమాన్ విజయయాత్ర కరపత్రాలు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, చీట్ల గంగాధర్, సింగం గంగాధర్, నారేందుల శ్రీనివాస్, వేముల పోచమల్లు, ఎడమల వెంకట్ రెడ్డి,బండారి మల్లికార్జున్, చంద కిషన్ రావు, చింతల గంగాధర్, జున్ను సంతోష్, టెంపుల్ మాజీ అధ్యక్షుడు బండారి రాజీ రెడ్డి, రామచంద్రం, నర్సయ్య, చుక్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ధూప దీప నైవేద్య అర్చకుల సమస్యలపై మంత్రికి వినతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ధూపదీప నైవేద్య అర్చకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు అర్చకులు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. జిల్లా ధూప దీప నైవేద్య అర్చకుల సంఘ అధ్యక్షులు రాచర్ల పార్థ సారథి శర్మ ఆధ్వర్యంలో హైదరాబాదులో మంత్రిని నేరుగా కలిసి వినతి పత్రం సమర్పించారు. అర్చకుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని మంత్రికి ఇచ్చిన వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసిన వారిలో తిమ్మాపూర్ ప్యాక్స్ వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి పరాంకుశం రమేష్, కోశాధికారి కె.వి. ఆర్ వెంకట రమణాచార్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగళ్ళ రవికుమార్, ప్రచార కార్యదర్శి చర్లపల్లి సీతారాములు శర్మ, గౌరవ సలహాదారు పారు నంది ఆంజనేయ శర్మగారులు ఉన్నారు.

## ఆరవ సారి రక్తదానం చేసిన జాతీయవాద ఉపాధ్యాయుడు

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ మండలం మహితాపూర్ కు చెందిన చెర్లకొండాపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న జాతీయవాద ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త దొంగ జితేందర్ రెడ్డి ఆరవ సారి రక్తదానం చేసాడు.జగిత్యాల జిల్లా కేంద్రంలో గల నేలవెల్లి బ్లడ్ బ్యాంకు లో రక్తదానం చేసిన జాతీయవాద ఉపాధ్యాయుడిని తెలంగాణ యాదవ మహాసభ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ అభినందించారు.

## పెరిగిన ఆస్తి పన్ను వసూళ్లు

### పనితీరు కనబరిచిన సిబ్బంది

### కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ దిశా నిర్దేశం అభినందనీయం

గోదావరిఖని ,ప్రభాతవార్త:

గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం ఆస్తిపన్ను వసూళ్ళలో రామగుండం నగర పాలక సంస్థ మెరుగైన పని తీరు కనబరిచింది. గత ఏడాది మార్చి 31 నాటికి 55.58 శాతం వసూలు కాగా ఈ ఏడాది 72.50 శాతం వరకు వసూలు కావడం గమనార్హం. గత ఐదు సంవత్సరాల స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి సగటు 12.09 శాతానికి మించి ఆస్తి పన్ను వసూళ్ల వృద్ధి రేటు సాధించిన మునిసిపాలిటీలకు మంజూరయ్యే 15వ ఆర్థిక సంఘం పెర్ఫార్మెన్స్ గ్రాంట్ పొందడానికి రామగుండం నగర పాలక సంస్థ అర్హత సంపాదించింది.పన్ను వసూళ్లలో రామగుండం నగర పాలక సంస్థ ఈ ఘనత సాధించ్నడ వెనుక స్పెషల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, కమీషనర్(ఎఫ్ ఎ సి ) గా భాద్యతలు నిర్వర్తిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ ఘననీయమైన కృషి ఉంది. నగర పాలక సంస్థ నిర్వహణలో ప్రధాన పాత్ర పోషించే ఆస్తిపన్ను వసూళ్లు అంతంత మాత్రంగా ఉన్న నేపథ్యంలో ఫిబ్రవరి లో స్పెషల్ డ్రైవ్ ప్రారంభించారు. అంతకుముందు నగరంలోని అస్సెస్మెంట్ లన్నీ 22 రెవెన్యూ బ్లాకులలో భాగమై ఉండేవి. ఒక్కొక్క బ్లాకుకు ఒక బిల్ కలెక్టర్ వసూలు చేస్తుండే వాడు. అదనపు కలెక్టర్ ఆదేశాలతో అస్సెస్మెంట్ లన్నీ ఎలక్షన్ డివిజన్ ల ప్రాతిపదికన అంటే 50 డివిజన్లకు విభజించారు.అందుబాటులో ఉన్న సిబ్బందికి తోడు కొత్తగా నియామక మైన వారికి విధులను కేటాయిస్తూ ఒక్కొక డివిజన్ కు ఒక్కొక్కరు చొప్పున 50 మందిని వార్డు అధికారులుగా నియమించారు. వారికి సహాయకులుగా కార్యాలయంలో అదనంగా ఉన్న సిబ్బందిని నియమించారు. ఉదయం 8 గంటల నుండే పన్ను వసూళ్ల పురోగతిని ఆన్ లైన్ మాధ్యమం ద్వారా ఎప్పటికప్పుడు సమీక్షి స్తూ కమీషనర్ సూచనలు చేస్తుండడం, వారాంతపు సమీక్షా సమావేశాలు తరచుగా నిర్వహించడం మూలంగా సత్ఫాలితాలు వచ్చాయి. పారిశుధ్య వాహనాల ద్వారా వాడ వాడలా మైకులతో ప్రచారం చేయడం, ఫ్లెక్సీలు ముద్రించి ముఖ్య కూడళ్లలో ప్రదర్శించడం ఉపకరించింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా 90 శాతం వడ్డీ మినహాయింపు ప్రకటిస్తూ ఆఖరి వారంలో ఉత్తర్వులు జారీ చేయడం మరింత కలిసి వచ్చింది.ఎక్కువ మంది ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఉగాది, రంజాన్ పండుగల సెలవు దినాల్లోనూ పన్ను వసూలు సిబ్బంది పని చేసేలా కమీషనర్ చర్యలు తీసుకున్నారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్ లల్లో అభివృద్ధి పనులు జోరుగా సాగుతుండటం, అన్ని మునిసిపల్ సేవలు మెరుగ్గా అ్నదించడానికి చేపట్టిన చర్యలు ప్రజలు పన్నులు చెల్లించడానికి దోహదపడ్డాయి. తద్వారా ఈ దఫా పన్ను వసూళ్ల స్పెషల్ డ్రైవ్ విజయవంతమైంది.

## మహనీయుల జయంతి ఉత్సవాలకు సహకరించండి

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలో ఈ నెల 5 నుంచి 14 వరకు నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలకు సహకరించాలని గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డికి విన్నవిస్తూ ఎస్ఐ ఎల్.భూమయ్యకు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ నెల 5న భారత మాజీ ఉప ప్రధాని దివంగత బాబు జగ్జీవన్ రామ్ జయంతి స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ముందు నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల 11న మహాత్మ జ్యోతిరావు జయంతి స్థానిక రాజేష్ థియేటర్ వద్ద గల జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 14న రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తుగా సమాచారం ఇచ్చే నిమిత్తం ఈ వినతి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, మైస రాజేష్ పాల్గొన్నారు.

## విదేశీ విద్యకు ప్రభుత్వ ప్రోత్సాహం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :

విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు ఆసక్తి కలిగిన పేద విద్యార్థులను ప్రభుత్వం ప్రోత్సాహిస్తోంది.ఆర్థికంగా ఉన్నవారితో సమానంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలకు చెందిన పేద విద్యార్థుల విదేశీ ఉన్నత విద్య కలను సాకారం చేసుకోవడానికి వీలుగా సర్కారు అవకాశాలు కల్పిస్తున్నదని తెలంగాణ విద్యార్థుల పోషక సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ విద్యార్థుల సమాచారం కోసం తెలిపారు.

# ఘనంగా ప్రభుత్వ విప్ అడ్లూరి జన్మదిన వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త:
మండల కేంద్రంలో మంగళవారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పాఠశాలలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ మండల ఉపాధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చాట్ల విజయభాస్కర్ ,బందారి శ్రీనివాస్ ,సంది మల్లారెడ్డి , అధికార ప్రతినిధి పూసాల తిరుపతి , నాయకులు కడారి తిరుపతి ,తోట మల్లేశం మద్దెల సుధీర్ , కోలాపూరి చంద్రశేఖర్, అమీర్ శెట్టి లక్ష్మీనారాయణ,శ్రీరామ్ అంజయ్య ,పటేల్ సత్యనారాయణ రెడ్డి, ఇస్లావత్ రవి నాయక్, మందపల్లి అంజయ్య, మారం కొమురయ్య, చెట్ల కిషన్ , కుంచె రాజేందర్



,చాట్లా ప్రశాంత్ వడ్లూరి ప్రవీణ్ కుమార్ ,లింగంపల్లి మహేష్ నరేందర్ ,పెద్ద సత్యం ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి , మల్యాల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ జన్మదినం సందర్భంగా అనాధలైన పిల్లలకు ఆర్థిక సాయం

### -రూ. 25000 ఆర్థిక సాయం అందించిన శైలేందర్ రెడ్డి
### -ఇద్దరు పిల్లలకు ఉచిత విద్య వసతి కొరకు ప్రభుత్వ విప్ హామీ

ఎండపల్లి ప్రభాతవార్త:
మండలంలోని మారేడుపల్లి లో ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదినం సందర్భంగా మారేడుపల్లె గ్రామంలో ఇటీవల తండ్రిని కోల్పోయి అనాధలైనా నిరుపేద కుటుంబానికి చెందిన



బిట్కు వర్షిత ,అశ్విత్ , కుటుంబానికి పీసీసీ కార్య వర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, మండల నాయకులు కార్యకర్తలు తరపున 25000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి,ఇద్దరు పిల్లలకి ఉచిత విద్య వసతి ఇప్పిస్తానని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మాట ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు బాలసాని మల్లేశం గౌడ్,వైస్ చైర్మన్ గోల్ల తిరుపతి మాజీ సర్పంచులు మెరుగు మురళి గౌడ్ ,పూదరి రమేష్ ,సందీప్ రెడ్డి, డైరెక్టర్లు పోలోజు శ్రీనివాస్ ,సంజీవ్ ,మన్నె జితేందర్,గెల్లు శ్రీనివాస్ ,వడకాపురం రవి,మహేందర్ ,శ్రీనివాస్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు

## చిలువకోడూరులో ఎడ్లబండ్ల పోటీలు

గొల్లపల్లి ప్రభాతవార్త :



ఉగాది సందర్భంగా మండలంలోని చిల్వకోడూరులో శ్రీ రామలింగేశ్వర స్వామి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించారు. పోటీలలో పాల్గొనడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి నిర్వాహకులు ఎడ్లబండ్లను తీసుకువచ్చారు పోటీలను తిలగించడానికి ప్రజలు తరలివచ్చారు. పోటీలలో భాగంగా బుగ్గారం మండలం శకల్ల కు చెందిన దొనకొండ సుధీర్ మొదటి, జగదేవ్ పేటకు చెందిన క్యాతం జితేందర్ రెండవ, తిరుమలాపూర్ పిడి చెందిన గుండు మల్లన్న మూడవ బహుమతులు గెలుచుకున్నారు.విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ దాసరి తిరుపతి గౌడ్ ,వైస్ చైర్మన్ సింగార కొమరయ్య, శ్రీనివాస్,కనకయ్య, కొమురయ్య, కూన రాజేందర్, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

## యమధర్మరాజు ఆలయంలో అభిషేకం

ధర్మపురి ప్రభాతవార్త:
భరణి నక్షత్రం పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన యమధర్మరాజు ఆలయంలో మంగళవారం స్వామివారికి అభిషేకం నిర్వహించారు. దేవాలయంలో అర్చకులు,వేద పండితులు యమధర్మరాజు వారికి పురుష సూక్తం, లక్ష్మీ సూక్తం, మన్య సూక్తం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి అభిషేక నిర్వహించారు. అలాగే ఆయుష్య హోమం, హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించగా స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాలలో నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు యమధర్మరాజు ఆలయంతో పాటు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్,



## రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

### ఎంపీడీవో రామిరెడ్డి

గొల్లపల్లి ప్రభాతవార్త :
మండలంలోని అర్హులైన ఎస్సీ, బీసీ ,మైనార్టీ ,ఈ బి సి, వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతి,యువకులు,దివ్యాంగులు రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సామ రాంరెడ్డి ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించాలన్న లక్ష్యంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టారని అర్హులైన వారికి 70 శాతం నుండి 100 శాతం వరకు సబ్సిడీ రుణాలు అందించడం జరుగుతుందని 10 శాతం నుండి 30 శాతం వరకు బ్యాంకు రుణం అందిస్తుందని వ్యవసాయేతర రంగాలకు 21 నుండి 55 వరకు, వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు 21 నుండి 60 సంవత్సరాల వయసు వరకు అర్హులు అన్నారు. అవసరమైన పత్రాలతో ఈ నెల 14 వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని అట్టి దరఖాస్తుపత్రాలను మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

## ఘనంగా ఆడ్లూరి జన్మదిన వేడుకలు

గొలపల్లి ప్రభాతవార్త :



ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లురి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గొల్లపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఓడినా గెలిచినా ప్రజలకు అందుబాటులో ఉండి నిత్యం ప్రజలతో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమానికై పాటుపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ లు చిర్ర గంగాధర్, రేవెల్లె సత్యనారాయణ,కాసారపు అరవింద్ గౌడ్, శనిగరపు మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ లు కస్తూరి హరికిరణ్, కొండ వెంకటేష్ గౌడ్, ఆవునూరు శ్రీధర్, మండల బీసీ సెల్ అధ్యక్షులు కాస గంగాధర్,పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్, నాయకులు రాపల్లి గంగన్న, కొమురయ్య, శ్యామ్, ఒర్సు విజయ్, సుద్దాల శేఖర్, విక్రం రెడ్డి, తిరుపతి, సుమన్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ధర్మపురి వార్త

## ఘనంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు

బుగ్గారం ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేశారు చేశారు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణి చేశారు బుగ్గారం మండల కేంద్రంలోనిమండల మంగళవారం రోజు ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు.సుభాష్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశాము ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అభిమానులు సుమారు 50మంది రక్తదానం చేశారు అన్నారు. తదనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రత్యేక అభిమానంతో బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీద పాట వ్రాయించి ఆయన జన్మదిన సందర్భంగా విడుదల చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అడ్లూరు లక్ష్మణ్ కుమార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో ఘనంగా ప్రభుత్వ విప్ జన్మదిన వేడుక

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలంలో మంగళవారం రోజున ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలను ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం గిరిజన సంక్షేమ మిని గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మారం మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తిరుమలాపూర్‌లో ప్రభుత్వ విప్ జన్మదిన వేడుకలు

గొల్లపల్లి ప్రభాతవార్త :



మండలంలోని తిరుమలాపూర్ పిడి, బొంకూర్ గ్రామాల లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, దుబాయ్‌లో అడ్లూరి అభిమానులు ప్రభుత్వ విప్ అడ్లురి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కోసి మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు కాస గంగాధర్, బొంకుర్ మాజీ ఉపసర్పంచ్ ఆవునురి శ్రీధర్, బొంకూర్ గ్రామ శాఖ అధ్యక్షులు కాస సాగర్, ముల్కల శ్రీనివాస్, దుబాయిలో రాఘవపట్నం గ్రామానికి చెందిన సాయివేణి రమేష్, వెంగల్దాస్ రాజేశం, మార్కం సతీష్,సాగర్ ,లింగారెడ్డి పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులను రెచ్చగొట్టే ప్రయత్నం...

- 20 ఏళ్ల క్రితమే ప్రభుత్వానికి యూనివర్సిటీ మధ్య భూ బదలాయింపు
- కిషన్ రెడ్డి, బండి సంజయ్, బిఆర్ఎస్‌లవి ఒకే గొంతుక
- కాంట్రవర్సీ, కన్ఫ్యూజన్‌తో లాభం పొందాలని చూస్తున్నారు
- రాష్ట్ర బిసీ సంక్షేమ, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 01, ప్రభాతవార్త :



తెలంగాణ సెంట్రల్ యూనివర్సిటీ స్థలం గుంజుకుంటున్నట్లు ఆరోపణలు చేస్తూ విద్యార్థులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డిలతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 2023 డిసెంబర్ 7 న తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ లో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందన్నారు. అప్పటి వరకు ఉన్న ముళ్ల కంచెలు తొలగించి ఇందిరా పార్క్ ధర్నా చౌక్ ఓపెన్ చేసి ప్రజాస్వామిక పరిపాలన కొనసాగించామని ఎన్నికైన మొదటి నెల నుండి బిఆర్ఎస్, బీజేపీ రెండు కవలల పిల్లల లాగా తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి పిల్లి శాపనార్థాలు పెడుతూ ప్రభుత్వం కూలిపోతుందని ప్రభుత్వం సక్సెస్ కావద్దని ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ సెంట్రల్ యూనివర్సిటీ స్థలం గుంజుకుంటున్నట్టు ఆరోపణలు చేస్తూ విద్యార్థులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థి సంఘం నాయ కుడిగా విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తున్నాని 2004 లో పంచనామా చేసి 400 ఎకరాలు యూనివర్సిటీ కి సంబంధం లేదని గోపనపల్లి లో ఆల్టర్నేటివ్ ల్యాండ్ కింద తీసుకోవడం జరిగిందని 20 సంవత్సరాల క్రితం ప్రభుత్వానికి యూనివర్సిటీ కి మధ్య భూ బదలాయింపు జరిగిందని పొన్నం వివరించారు. కంచే, గోపన పల్లి గ్రామాల పరిసరాల్లో 132 ఎకరాలు ఎన్జీవో లకు కేటాయించడం జరిగిందని బిజెపి బీఆర్ఎస్ నాయకులు 10 సంవత్సరాల్లో అది. కారంలో ఉండి కోర్టులో కేసులు నడుస్తుంటే యూనివర్సిటీకి సంబంధించిన అధికారులు కూడా ఈ స్థలం మాది అని కూడా న్యాయపరమైన పోరాటంలో భాగస్వామ్యం తీసుకోలేదని తెలిపారు. 2004 నుండి న్యాయబద్ధమైన పోరాటం ప్రభుత్వం చేస్తుందని ఈ 400 ఎకరాలు కోర్టు ద్వారా ప్రభుత్వానికి వచ్చిందని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి ఈ భూమికి సంబంధం లేదన్నారు. కేసిఆర్ చేత ప్రతిపాదించబడిన రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కన్ఫ్యూజన్ ,కాంట్రవర్సీ తో లాభం పొందాలని చూస్తున్నారని మంత్రి ధ్వజమెత్తారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్, బిఆర్ఎస్ పార్టీ ఒకే గొంతుగా తానా తందన అంటూ విద్యార్థులను రెచ్చ గొడుతూ ప్రభుత్వం తప్పు చేస్తుందని అబద్ధతా భావంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. 20 సంవత్సరాలుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధం లేకుండా ఆ స్థలాన్ని కోర్టులో కొట్లాడి హక్కుగా ప్రభుత్వానికి వచ్చిన భూమిపై ఇప్పుడు యూనివర్సిటీ అధికారులు ఎలా మాట్లాడుతారని ప్రతిపక్షాలు బిఆర్ఎస్, బీజేపీ స్టాండ్ ఏంటని ప్రశ్నించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యాపరంగా అభివృద్ధి చేసే ప్రభుత్వ ఈ ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి నుండి మొదలు వైస్ ఛాన్సలర్ల నియామకం ఉపాధ్యాయుల నియామకం ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు పాఠశాలల మౌలిక సదుపాయాలు అన్ని రకాల ఏర్పాటుచేసి విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తమ ప్రభుత్వం చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్ని వందల ఎకరాల భూములు అమ్మారు...ఎన్ని ప్రభుత్వ రంగ సంస్థలను మూసేశారు. ఎయిర్ ఇండియా , బిఎస్ఎన్ఎల్, ఎయిర్పోర్ట్, పోర్టులు , సింగరేణి గనులు , రైల్వే లైన్లు అమ్మేశారని ఆరోపించారు. ఈ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థల ఆదానీ అంబానీ పేరు మీద అమ్మేసిన మీరు మాట్లాడు తున్నారా...? బండి సంజయ్ ను అడుగుతున్న అప్రకటిత అభద్రత భావాన్ని సృష్టించడంలో మీరు డాక్టరేట్‌రని ఎమ్మెల్సీ గెలిస్తే కాంగ్రెస్ కి రంజాన్ గిఫ్ట్ ఇచ్చాం అంటున్నారని చల్లని ఓట్లన్నీ మీకు మెజార్టీ రాలేదని పొన్నం పేర్కొన్నారు. దేశంలో ఇన్ని వ్యవస్థలను అమ్మిన మీరు కిషన్ రెడ్డి సౌండ్ సిస్టం కేసీఆర్ దిబిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ ని ఎందుకు తొలగించారో చెప్పరు అప్పటి నుండి ఇప్పటి వరకు బిజెపి అధ్యక్ష పదవిని మార్చుకోలేకపోతున్నారని కిషన్ రెడ్డి బిఆర్ఎస్ బినామీ అని ఆరోపించారు. విద్యార్థులు రాజకీయ నాయకుల అంశంలో ప్రేరేపితం కావొద్దని కోరారు. ఐటీ రంగానికి తలమానికంగా మారుతుందని అసలు ఎజెండా, అసలు రహస్యం ఇక్కడ పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే బీఆర్ఎస్ నాయకుడు రాజపుష్ప, మై హోమ్ రామేశ్వరరావు ఐలాండ్ లు కట్టి రేపు అమ్ముకోవడకుండా ఇబ్బందులు అవుతాయని ఇలా చేస్తున్నారని మంత్రి ఆరోపించారు. ఇద్దరు ప్రముఖ బిల్డర్లు వారిద్దరి రియల్ ఎస్టేట్ బిల్డింగులు కాపాడుకోవడానికి దీనిని హిడెన్ ఏజెండాగా బిఆర్ఎస్ బిజెపి చేస్తుందని మంత్రి పొన్నం ఆరోపించారు.

# రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమం

- రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- సిరిసిల్లలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన మంత్రి, విప్

సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 01, ప్రభాతవార్త :

రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమని రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద ఉన్న రేషన్ దుకాణంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితే తో కలిసి మంగళవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని మంత్రి, విప్, కలెక్టర్, ఎస్పీ తదితరులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రారంభించారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు రాష్ట్రంలోని 17,263 రేషన్ దుకాణాల్లో రెండు లక్షల 91 కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా వివిధ పథకాలు అమలు చేస్తుందని వివరించారు. దాదాపు 60 వేల ఉద్యోగాలను తమ ప్రభుత్వం భర్తీ చేసిందని గుర్తు చేశారు. మహిళల అందరికీ ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. మహిళా మణులను కోటీశ్వరులుగా చేయాలని సదుద్దేశంతో ఇప్పటికే ఇందిరా మహిళా శక్తి కింద వివిధ యూనిట్లు ప్రారంభించామని తెలిపారు. అలాగే సోలార్ యూనిట్లు మహిళా సంఘాలకు బస్సులు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. సన్న ధాన్యం పండించే రైతులకు క్వింటాలుకు అదనంగా 500 అందజేస్తూ ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఆర్టీసీకి నూతన బస్సులు అందజేస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందజేస్తున్నామని వివరించారు. జిల్లాలోని 345 రేషన్ దుకాణాలు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సోషియో ఎకనామిక్ సర్వే ను ఇటీవల నిర్వహించిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లును ఆమోదించిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని నేత కార్మికులకు భరోసా కల్పిస్తూ గత బకాయిలను విడుదల చేసిందని, అలాగే యార్న్ బ్యాంకును ప్రారంభించిందని వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. దాదాపు 20వేల కోట్ల రూపాయల రైతుల రుణాలను



ప్రభుత్వం మాఫీ చేసిందని వెల్లడించారు. త్వరలో పెన్షన్ పంపిణీ ఇతర కార్యక్రమాలను ప్రారంభించనున్నామని తెలిపారు. జిల్లాలోని 345 రేషన్ దుకాణాల ద్వారా లక్ష 70 వేల రేషన్ కార్డుల లబ్ధిదారులకు3275 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా లబ్ధిదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప తిరుపతి రెడ్డి, అదరపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి పౌర సరఫరాల మేనేజర్ రజిత, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, నాయకులు గడ్డం నర్సయ్య, మ్యాన ప్రసాద్, వైద్య శివప్రసాద్, కామని వనిత, మడుపు శ్రీదేవి, కల్లూరి చందన, గోలి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**నర్సింగపూర్‌లో ఉచిత సన్న బియ్యం పంపిణి ప్రారంభం**

చందుర్తి ఏప్రిల్ 1 ప్రభాతవార్త:



నిరుపేదల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.. మంగళవారం చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పేద ప్రజలకు పంపిణీ చేస్తున్న ఉచిత సన్నబియ్యం పథకాన్ని ప్రభుత్వ విప్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు అందించే దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యం అందించాలని ఒక దృఢ సంకల్పంతో రాష్ట్రంలో మేనిఫెస్టోలో చెప్పకుండా ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొట్టమొదటి సరిగా నర్సింగాపూర్ గ్రామంలో అమలు చేయడం జరిగిందన్నారు.. ఆనాడు ప్రజాపాలన పథకాన్ని కూడా మొట్టమొదలు నర్సింగాపూర్ గ్రామంలో ప్రారంభించినట్లు తెలిపారు..గతంలో దొడ్డు బియ్యం మెత్తగా ఉంటుందని మధ్య దళారులకు అమ్మి వారు దానిని రీసైక్లింగ్ చేసి మళ్ళీ మనకు విక్రయించే పరిస్థితి ఉండేది అన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ పరిస్థితులన్నీ చూసి పేద ప్రజలందరికీ ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు పై దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ఆరు కిలోల సన్నంబి అని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు...దేశంలో పేద ప్రజలకు ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రారంభించేసిందని, ఉపాధి హామీ పథకాన్ని, గరీబి హటావో, ఇందిరమ్మ ఇల్లు, భూములేని వారికి పోడు భూములు, బ్యాంకుల జాతీయకరణ లాంటి అనేక సంక్షేమ పథకాలను పేదవారి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిందన్నారు... ఎన్ని పేదలకు ఉపయోగపడే కార్యక్రమాలు తీసుకున్న వాటన్నింటినీ కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ మాత్రమే ప్రారంభించిందని అన్నారు..ఆనాడు స్వతంత్రం వచ్చిన తొలినాళ్లలో 15 వేల గ్రామాల్లో మాత్రమే కరెంటు సదుపాయం ఉండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నేడు ప్రతి ఇంటికి కరెంటును అందించడం జరిగిందని తెలిపారు.. రైతులను రాజుగా చేయాలని ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత కరెంటు ప్రారంభించారు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు..మన ప్రాంతంలో ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి మల్యాల ప్రాంతానికి తీసుకువచ్చి 1737 కోట్లతో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పనులను ప్రారంభించడం జరిగిందని ఆనాటి నుండి గత పాలకులు మన ప్రాంత ప్రాజెక్టులను పడవ పడేలా చేశారని, గతంలో రుద్రం,గి చందుర్తి, ఫాజు ల్ నగర్ ప్రాజెక్టులను 2009 పూర్వమే పూర్తి చేశామని తెలిపారు...మీ దీవెనల వల్ల ఎమ్మెల్యేగా గెలిచి ప్రభుత్వము వచ్చాక మళ్ళీ కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్, మర్రిపల్లి రిజర్వాయర్ పనులను ముమ్మరంగా కొనసాగుతున్నయని, సనుగుల దగ్గర లచ్చపేట తండకు వెళ్లే కాలువ పనులు, ఎర్ర చెరువు పటేల్ చెరువు, ఆసిరెడ్డిపల్లి కొచ్చేరుకు నీటిని తీసుకువచ్చే పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు... ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని ఇందులో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు, ఇందిరమ్మ ఇల్లు, రైతు రుణమాఫీ, 500 కి సిలిందర్, గల్ఫ్ లో మరణించిన కార్మికులకు ఐదు లక్షల ఎక్స్రేషియా ఇవ్వడం జరుగుతుందన్నారు...వేములవాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నానీ మొన్నటి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచుమించు ఎనిమిది మంది మంత్రుల చేతుల మీదుగా 1000 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు..రాష్ట్ర ప్రభుత్వం ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని బీసీ కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని అలాగే 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ చేయడం జరిగిందన్నారు. రాజకీయంగా జన్మనిచ్చిన చందుర్తి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఖీమ్యా నాయక్ ,జిల్లా పౌరసరాల అధికారి వసంత లక్ష్మి , డీఎం రజిత,మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి,వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, తాహసిల్దార్ శ్రీనివాస్, డిటిసిస్ సత్యనారాయణ ,మాజీ జెడ్పీటీసీ నాగం కుమార్, ఆర్వ మహేందర్, నాయకులు గొట్టె ప్రభాకర్ ,పులి సత్యం, ముస్కు ముకుంద రెడ్డి,కాసారం శ్రీనివాస్, గంగాధర్, జీవన్ రెడ్డి, గణేష్, రామ్ రెడ్డి, బాజాల రవీందర్ రెడ్డి , ఎగోలపు శ్రీనివాస్, సంత పూరి బాలు దూది శ్రీనివాస్ రెడ్డి, దేవస్వామి, భీమరాజు కనకరాజ్, మట్టిమల్ల రవి మహిళలు పాల్గొన్నారు.